RNI:TS-28-0030298

# తెలంగాణ డైలి న్యూస్

ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 225 గురువారం, ఆగస్టు 27, 2026, పేజీలు - 06 వెల : 3/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

## నేపాల్ ప్రధానికి ప్రధాని మోదీ ఫోన్..
## అన్ని రకాల సాయం అందిస్తామని హామీ..

**న్యూఢిల్లీ:** భారత్ కు పొరుగు దేశమైన నేపాల్ లో ఆకస్మిక వరదలు భారీ విధ్వంసం సృష్టించాయి. టిబెట్ సరిహద్దు వెంబడి ఉన్న రసువా, ధాడింగ్, నువాకోట్ జిల్లాల గుండా ప్రవహించే భోటే కోశీ నదిలో వరద ఉప్పొంగింది. ఈ ప్రమాదంలో 100 మందికి పైగా భారతీయులతో సహా వందలాది మంది పర్యాటకులు గల్లంతయ్యారు. అలాగే అనేక గ్రామాలు, రహదారులు, జలవిద్యుత్ ప్రాజెక్టులు ధ్వంసం అయ్యాయి.వరదల్లో చిక్కుకుని దాదాపు 46 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇక బాధితుల సహాయార్థం భారత రాయబార కార్యాలయం అత్యవసర హెల్ప్ లైన్ నంబర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ మేరకు నేపాల్ సైన్యం హెలికాప్టర్లతో సహాయక చర్యలను ముమ్మరం చేసింది. ఇక ఈ విపత్కర పరిస్థితుల్లో నేపాల్ కు అండగా నిలుస్తామని భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. ఈ మేరకు నేపాల్ ప్రధాని బాలెన్ షాతో ప్రధాని



మోదీ ఫోన్ లో మాట్లాడారు. నేపాల్ లో ఆకస్మికంగా సంభవించిన ఈ విషాద ఘటనపై ప్రజలకు మోదీ సంతాపం తెలిపారు. అలాగే మృతుల కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు. ఈ కష్టకాలంలో నేపాల్ కు అవసరమైన మానవతా సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఇందుకు సంబంధించిన విషయాలను ప్రధాని మోదీ తన అధికారిక ఎక్స్ మాధ్యమంలో వేదికగా ప్రకటించారు.అలాగే నేపాల్ అధికారులతో భారతీయ బృందాలు సమన్వయం చేస్తున్నాయని ప్రధాని మోదీ వెల్లడించారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ విమానాల ద్వారా తగిన సాయం అందించేందుకు భారత్ ఏర్పాట్లు చేస్తోందని అన్నారు. అత్యవసర చికిత్సకు అవసరమయ్యే మందులు, రేషన్, ఇతర సరుకులు అందించాలని నిర్ణయించినట్లు స్పష్టం చేశారు. మరోవైపు నేపాల్ లో గల్లంతైన భారతీయులకు, వారి కుటుంబాలకు సాయం అందించేందుకు నేపాల్ లోని భారతీయ రాయబార ప్రకటించింది.

## ఒలింపిక్స్- 2026కు
## సిద్ధమవుతున్న తెలంగాణ

### : సీఎం రేవంత్



**హైదరాబాద్, ఆగస్టు 26:** ఒలింపిక్స్-2026కు తెలంగాణ సిద్ధమవుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ ఒలింపిక్స్‌కు అథ్లెట్లను సిద్ధం చేయడమే లక్ష్యమని అన్నారు. ప్రపంచ స్థాయి క్రీడా ప్రతిభకు తెలంగాణ వేదిక అవుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. బుధవారం హైదరాబాద్‌లో యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీ -ఖచీూఖ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది.ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. తెలంగాణ క్రీడాకారులకు ప్రపంచస్థాయి శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. స్పోర్ట్స్ సైన్స్, హైపెర్ఫార్మెన్స్‌పై భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు వివరించారు. కొరియా స్పోర్ట్స్ ఎక్సలెన్స్‌ను తెలంగాణకు తెస్తామన్నారు. యువ క్రీడాకారులకు కొత్త అవకాశాలు కల్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.

## వేటు పడితే.. కొండా సురేఖ తన
## పదవికి రాజీనామా చేస్తారా?



**వరంగల్, ఆగస్టు26 :** తెలంగాణ మంత్రి కొండా సురేఖపై కొన్ని రోజులుగా రాజకీయ వర్గాల్లో సీరియస్‌గా చర్చలు సాగుతున్నాయి. కాంగ్రెస్ అధిష్ఠానం ఆమెపై వేటు వేయడానికి సర్వం సిద్ధం చేసిందని ప్రచారం జరుగుతోంది. ఒకవేళ ఇదే నిజమైతే.. ఆమె తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తారనే వార్తలు జోరందుకున్నాయి. అయితే కొండా సురేఖ ప్రస్తుతం దేనిపైనా స్పందించకుండా మౌనం వహిస్తున్నారని తెలుస్తోంది. నిన్నటి (మంగళవారం) నుంచి ఆమె హనుమకొండ రామ్‌నగర్‌లోని తన నివాసంలో ఒంటరిగా ఉన్నారని సమాచారం. ఎవరినీ కలిసేందుకు అపాయింట్‌మెంట్లు కూడా ఇవ్వడంలేదు.అధిష్ఠానం నిర్ణయం తర్వాతే స్పందన సురేఖపై వేటు వేయాలని క్రమశిక్షణ కమిటీ ఇప్పటికే రిపోర్ట్ ఇచ్చింది. కానీ పార్టీ అధిష్ఠానం ఇంకా ఎలాంటి నిర్ణయాన్ని ప్రకటించలేదు. వేటు విషయంపై క్లారిటీ వచ్చాకే స్పందించాలని సురేఖ భావిస్తున్నారని తెలుస్తోంది. అందుకే ప్రస్తుతానికి మౌనదీక్ష చేస్తున్నారని ప్రచారం సాగుతోంది. కాంగ్రెస్ వేటు వేస్తే ఆమె తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తారని విశ్లేషకులు చెబుతున్నారు. ఎన్ని వార్తలు వచ్చినా కొండా దంపతులు మాత్రం స్పందించడం లేదు.. ఖండించడమూ లేదు. దీంతో వీరి వ్యూహం ఏంటో ఎవరికీ అంతుచిక్కకుండా ఉంది.ఇటీవల కొండా సురేఖ కుమార్తె సుస్మిత సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.

## బేషరతుగా తొలిగించకుంటే
## ఇక హరీష్ హెచ్చరిక..!!

**హైదరాబాద్, ఆగస్టు 26:** మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వానికి హెచ్చరిక చేసారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ లేదని విమర్శించారు. ప్రభుత్వం మెడలు వంచి బాధితు లకు న్యాయం చేసే బాధ్యత తమపై ఉందని చెప్పారు. బాధితులకు న్యాయం చేయకుంటే తాము పోరాటానికి సిద్ధమని వెల్లడించారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సెక్షన్ 22ఏను తొలగింపజేస్తామని స్పష్టం చేశారు. సెక్షన్ 22ఏ జాబితాలోని భూములన్నీ తొలగించకుంటే సెక్రటేరియట్ ముట్టడిస్తామని హరీష్ హెచ్చరించారు.బీఆర్ఎస్ మాజీ నేత హరీష్ కీలక వ్యా ఖ్యలు చేసారు. సెక్షన్ 22ఏ బాధితుల సమావేశంలో వారి సమ స్యలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ ఉద్దేశంతో సెక్షన్ 22ఏ తీసుకొచ్చిందని ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలో ప్రజ లు కేంద్రంగా పరిపాలన



కొనసాగిందని తెలిపారు. అదే రేవంత్ పాలనలో భూములు కేంద్రంగా పరిపాలన కొనసాగుతోందని విమర్శించారు. ప్రజలకు ఏం కావాలో ఆలోచించిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికీ తాగునీరు, 24 గంటల కరెంటు అందించారని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలని కేసీఆర్ తపన పడ్డారని చెప్పారు. కేసీఆర్ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచారని అన్నా రు. తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా మార్చారని తెలి పారు. దేశానికే తెలంగాణను అన్నపూర్ణగా మార్చారని పేర్కొ న్నా రు.సెక్రటేరియట్ ముట్టడి హెచ్చరికరాష్ట్రవ్యాప్తంగా కోటి ఎకరాలను సెక్షన్ 22ఏ జాబితాలో చేర్చారని హరీశ్‌రావు తెలి పారు. ఒక్క హైదరాబాద్‌లోనే లక్షలాది ఆస్తులను ఈ జాబితాలో పెట్టారని పేర్కొన్నారు. కాలనీలకు కాలనీలు 22ఏ జాబితాలోకి వెళ్లాయని అన్నారు. రాత్రికి రాత్రి భూములన్నీ నిషేధిత జాబితాలో పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు గుండెమీద చెయ్యేసుకుని ప్రశాంతంగా నిద్రపోయే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడు హైడ్రా వస్తదో.. ఎప్పుడు సెక్షన్ బతుకుతున్నారని తెలిపారు.

## కొండా సురేఖ వివాదం వేళ..
### భట్టి విక్రమార్కతో కొండా మురళి



**హైదరాబాద్, ఆగస్టు 26:** కాంగ్రెస్‌లో కొండా సురేఖ వ్యవహారం ఉత్కంఠ రేపుతున్న సమయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కొండా మురళి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమావేశం కావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ భేటీలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కూడా పాల్గొన్నారు. అయితే తన కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలతో తమకు సంబంధం లేదని కొండా మురళి స్పష్టం చేశారు. కాంగ్రెస్ అగ్రనేతలపై తమకు పూర్తి విశ్వాసం ఉందని, పార్టీని వీడే ప్రసక్తే లేదన్నారు. క్రమశిక్షణ కమిటీ నిర్ణయం వెలువడే వరకు ఈ అంశంపై తాను మాట్లాడబోనని తెలిపారు.భట్టి విక్రమార్కతో కొండా మురళి, కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి భేటీతెలంగాణ కాంగ్రెస్ పార్టీలో కొండా సుస్మిత వ్యాఖ్యలు, మంత్రి కొండా సురేఖ వ్యవహారం తీవ్ర దుమారం రేపుతున్నవేళ మరో కీలక రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కాంగ్రెస్ నేత, కొండా సురేఖ భర్త కొండా మురళి.. హైదరాబాద్ ప్రజాభవన్‌లో సమావేశం కావడం సర్వత్రా ఆసక్తికరంగా మారింది. అయితే ఈ భేటీకి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కూడా హాజరు కావడం రాజకీయ వర్గాల్లో మరింత చర్చకు దారి తీసింది. అదే సమయంలో అక్కడికి వచ్చిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కూడా ఈ సమావేశంలో పాల్గొనడంతో కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు రసవత్తరంగా మారాయి.మంత్రి కొండా సురేఖ,నేపథ్యంలో వీరి భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది.

## ఆయిల్‌పామ్ సాగుకు భారీ ప్రోత్సాహం కోసం
## ప్రత్యేక కార్యాచరణ

**హైదరాబాద్, ఆగస్టు 26:** తెలంగాణలో ఆయిల్‌పామ్ సాగుకు భారీ ప్రోత్సాహం కోసం ప్రత్యేక కార్యాచరణకు ప్రభుత్వం శ్రీకారం చుడుతోందని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. వరి పంటకు లాభదాయక ప్రత్యామ్నాయంగా ఆయిల్‌పామ్ విస్తరణపై ప్రభుత్వం ఫోకస్ పెట్టిందన్నారు. బుధవారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. సూర్యాపేటలో ఇంటిగ్రేటెడ్ ఆయిల్‌పామ్ హబ్ ఏర్పాటుకు రిలయన్స్ సంస్థ ఆసక్తి కనబరుస్తోందని చెప్పారు.
కోదాడ - హుజూర్‌నగర్ నుంచే ఆయిల్‌పామ్ విస్తరణ ప్రారంభించాలని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. సూర్యాపేట - ఖమ్మం -కొత్తగూడెం జిల్లాలతో భారీ ఆయిల్‌పామ్ కారిడార్‌కు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు.రైతుకు ఆదాయం.. సాగునీటికి పొదుపు.. రాష్ట్రానికి



పరిశ్రమే లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. రైతును వరి నుంచి మళ్లించాలంటే మెరుగైన ఆదాయం, మార్కెట్ భరోసా ఉండాలని అన్నారు. ఫార్మ్ టు ఇండస్ట్రీ విధానంలో ఆయిల్‌పామ్ సాగు - ప్రాసెసింగ్‌కు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలిపారు. సబ్బులు, పామ్ ఆధారిత వినియోగ వస్తువుల తయారీకి భవిష్యత్‌లో అవకాశం ఉందన్నారు. తెలంగాణలో ప్రస్తుతం 3.12 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు అవుతుందని చెప్పారు.రాష్ట్రవ్యాప్తంగా 65,691 మంది రైతులు ఆయిల్‌పామ్ సాగులో భాగస్వామ్యం అయ్యారని మంత్రి ఉత్తమ్ అన్నారు. ఆయిల్‌పామ్ విస్తరణకు ఇప్పటివరకు రూ.515.84 కోట్ల వ్యయం అయిందని వివరించారు. 2023 డిసెంబర్ తర్వాత కొత్తగా 1.29 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు అవుతోందని స్పష్టం చేశారు. 2026 - 27లో మరో 21,230 ఎకరాలకు ఆయిల్‌పామ్ విస్తరణ చేస్తామన్నారు. సూర్యాపేటలో ప్రస్తుతం 5,753 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు అవుతోందని వివరించారు.ఆయిల్‌పామ్ ఉందని మంత్రి ఉత్తమ్ తెలిపారు.

## జగన్ కు రాఖీ కట్టిన మహిళా నేతలు..!
## వైసీపీ కార్యాలయంలో రక్షాబంధన్..!

**గుంటూరు జిల్లా :** తాడేపల్లిలోని వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాల యంలో ఇవాళ రాఖీ పౌర్ణమి సంబరాలు జరిగాయి. రాఖీ పౌర్ణమి సందర్భంగా పార్టీ అధినేత వైయస్ జగన్ కు పలువురు మహిళా నాయకులు రాఖీలు కట్టారు. వివిధ ప్రాంతాలు నుంచి తరలివచ్చిన మహిళా నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు జగన్ కు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. దీంతో పార్టీ కార్యాలయంలోసందడి నెలకొంది.రాఖీ పౌర్ణమి సందర్భంగా తరలివచ్చిన పార్టీ మహిళా నేతలు ఈ సందర్భంగా వైయస్ జగన్‌కు రాఖీలు కట్టి స్వీట్లు కూడా తినిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలు, ఆప్యాయతలకు ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి సందర్భంగా వైయస్ జగన్‌ను కలిసి రాఖీ కట్టడం ఆనందంగా ఉందని మహిళా నాయకులు పేర్కొన్నారు. అలాగే తనకు ఆప్యాయంగా రాఖీలు కట్టిన మహిళలకు జగన్ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. వారితో కాసేపు ఆత్మీయంగా



మాట్లాడి, కుటుంబ సభ్యుల క్షేమ సమాచారాన్ని కూడా అడిగి తెలుసుకున్నారు.రాష్ట్రంలోని ప్రతి అక్కాచెల్లెమ్మ ఆనందంగా, సురక్షితంగా ఉండాలని, వారి కుటుంబాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని జగన్ ఈ సందర్భంగా ఆకాంక్షి ంచారు. రాఖీ పౌర్ణమి ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మహిళా నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి పార్టీ నాయకులకు రాఖీలు కట్టడం కనిపించింది. రాఖీ పౌర్ణమి నేపథ్యంలో నిత్యం చేసే రాజకీయాలు పక్కనబెట్టి వైఎస్సార్సీపీ నేతలు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకోవడం విశేషం.

## అమెరికా వీసా ఇంటర్వ్యూలకు బ్రేక్..
### ట్రంప్ సర్కార్ సంచలన నిర్ణయం..



**అమెరికా :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం వలస విధానాలను మరింత కఠినతరం చేస్తోం ది. ఇందులో భాగంగా ప్రపంచవ్యాప్తంగా అమె రికా రాయబార కార్యాలయాలు, కాన్సులేట్లలో ఇమ్మిగ్రెంట్ వీసా ఇంటర్వ్యూలను తాత్కాలి కంగా నిలిపివేయడం లేదా రీషెడ్యూల్ చేయడం ప్రారంభించింది. ఇప్పటికే ఇంటర్వ్యూ తేదీలు పొందిన కొందరు దరఖాస్తుదారులకు కూడా వారి అపాయింట్‌మెంట్లు మారుస్తున్నట్లు సమా చారం అందింది అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికా రాయబార కార్యాలయాలు, కాన్సులేట్లలో పనిచే స్తున్న కాన్సులర్ అధికారులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. వీసా దరఖా స్తుదారులను మరింత సమగ్రంగా, ఒకే విధమైన ప్రమాణాలతో పరిశీలించేందుకు ఈ శిక్షణ ఇస్తున్నట్లు అమెరికా అధికారులు తెలిపారు. ముఖ్యంగా అమెరికాలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ సంక్షేమ ప్రయోజనాలపై ఆధారపడే అవకాశం ఉన్న వ్యక్తులను గుర్తించడంపై కొత్త శిక్షణలో దృష్టి పెట్టనున్నారు ఇప్పటికే వీసా ఇంటర్వ్యూలకు అపాయింట్‌మెంట్ తీసుకున్న కొంతమంది దరఖాస్తుదారులకు వారి ఇంటర్వ్యూలు రద్దు లేదా రీషెడ్యూల్ అందుతున్నాయి.

# రేషన్ బియ్యం అక్రమ రవాణా గుట్టురట్టు..

● రేషన్ బియ్యం విక్రయిస్తున్న డీలర్ ను పట్టించిన గ్రామస్తులు



**పూడూర్, ఆగస్టు 27 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** పేద ప్రజలకు అందాల్సిన ఉచిత రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్న ఓ రేషన్ డీలర్ అక్రమ దందాను వికారాబాద్ జిల్లా పూడూరు మండలం తుర్క ఎనికేపల్లి గ్రామస్తులు అడ్డుకున్నారు. గుట్టుచప్పుడు కాకుండా వాహనంలో తరలిస్తున్న 8 బస్తాల రేషన్ బియ్యాన్ని గ్రామస్తులు సమయస్ఫూర్తితో రెడ్ హ్యాండెడ్‌గా రెవెన్యూ అధికారులకు అప్పగించారు. అనంతరం రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనాన్ని చన్ గోముల్ పోలీస్ స్టేషన్, తరలించినట్టు గ్రామస్తులు తెలిపారు. ?ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. రేషన్ డీలర్ వ్యవహారశైలిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి నెలా కార్డుదారులకు ఇచ్చే బియ్యంలో కోతలు విధిస్తూ, మిగిలిన బియ్యాన్ని అక్రమంగా బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. అర్హులైన పేదలకు సరుకులు ఇవ్వకుండా వేధింపులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. పేదల కడుపు కొడుతున్న సదరు డీలర్ లైసెన్స్‌ను వెంటనే రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. ?ఘటనా స్థలానికి చేరుకున్న రెవెన్యూ అధికారులు పట్టుబడిన 8 బియ్యం బస్తాలను స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వం పేదలకు అందించే రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అధికారులు స్పష్టం చేశారు. ఈ వ్యవహారంపై కేసు నమోదు చేసి పూర్తిస్థాయి విచారణ జరుపుతున్నామని, విచారణలో డీలర్ తప్పు రుజువైతే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ?మరోవైపు అక్రమ రవాణాకు ఉపయోగిస్తున్న వాహనాన్ని చన్ గోముల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రెవెన్యూ అధికారుల ఫిర్యాదు మేరకు నిత్యావసర సరుకుల చట్టం ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా కొనుగోలు వ్యవహారాల్లో ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## పరిగి పట్టణ పరిశుభ్రతే ధ్యేయం..

### - మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత వెంకటేష్



**పరిగి, ఆగస్టు 27 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** మున్సిపాలిటీ పరిధిలో ఈ రోజు తెల్లవారుజామున మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత వెంకటేష్ మార్నింగ్ విజిట్ నిర్వహించారు. ?ముందుగా మున్సిపల్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికుల హాజరును స్వయంగా పరిశీలించిన ఆమె, పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణపై సమీక్షించారు. వర్షాకాలం దృష్ట్యా రోడ్లపై చెత్త, వర్షపు నీరు నిల్వ ఉండకుండా తొలగించాలని, డ్రైనేజీలు శుభ్రం చేసి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి వార్డులో ఇంటింటి చెత్త సేకరణ సక్రమంగా జరగాలని సూచిస్తూ, ప్రజలు కూడా చెత్తను రోడ్లపై వేయకుండా మున్సిపల్ వాహనాల్లోనే వేసి సహకరించాలని కోరారు. ?అలాగే వర్షాల నేపథ్యంలో ప్రజలకు నిత్యావసర వస్తువులు సరిగ్గా అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. పరిగి పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచడమే ధ్యేయంగా సిబ్బంది పట్టుదలతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్ బీఆర్ఎస్‌లో కొత్త ఉత్సాహం.

● మాజీ ఎమ్మెల్యే వారసుడిగా రవీందర్ యాదవ్

● చురుగ్గా పర్యటిస్తూ కార్యకర్తలతో మమేకమైతున్న యువనేత



**?షాద్‌నగర్, ఆగస్టు 27 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** నియోజకవర్గంలో రాజకీయం వేగంగా మారుతోంది. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ పెద్ద కుమారుడు వై. రవీందర్ యాదవ్, నియోజ కవర్గంలో రాజకీయంగా చురుగ్గా పర్యటిస్తూ పార్టీ వర్గాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నారు. వివాదాలకు దూరంగా ఉంటూ, స్థానిక ప్రజలకు అందుబాటులో ఉంటారనే పేరు సంపాదించుకున్న రవీందర్ యాదవ్, రానున్న రోజుల్లో పార్టీకి కొత్త దిశానిర్దేశం చేసేందుకు అడుగులు వేస్తున్నారు. ?గత దశాబ్ద కాలంగా తన తండ్రి అంజయ్య యాదవ్ పాలనలో భాగస్వామిగా ఉన్న రవీందర్ యాదవ్, గత ఎన్నికల ఓటమి తర్వాత కూడా అధైర్య పడకుండా గ్రామాలు పర్యటిస్తూ కార్యకర్తలకు భరోసానిస్తున్నారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని పటిష్టం చేయడానికి ప్రణా ళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారు.ఇదే సమయంలో నియోజకవర్గంలో కొన్ని ఆసక్తికరమైన సంఘటనలు చోటుచేసుకున్నా యి. కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్వయంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ నివాసానికి వెళ్లే, తన కోడలి వివాహ పత్రికను అందజేశారు. నిన్నటిదాకా తీవ్రమైన రాజకీయ ప్రత్యర్థులుగా ఉన్న నేతల మధ్య ఈ రకమైన మర్యాదపూర్వక భేటీ జరగడం స్థానికంగా పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది. శత్రుత్వం కేవలం ఎన్నికలు, రాజకీయాల వరకే పరిమితమని, వ్యక్తిగతంగా మ ంచి, చెడుల సమయాల్లో కలసి ఉండాలనే సంకేతాన్ని వారు ఇచ్చారని స్థానికులు భావిస్తున్నారు. మరోవైపు యాదవ సామాజిక వర్గాని కి చెందిన నాయకులు కూడా పార్టీలకు అతీతంగా అంజయ్య యాదవ్ నివాసంలో సమావేశం కావడంతో పాటు, రవీందర్ యా దవ్‌కు యువ నేతగా ప్రజల నుంచి, సోషల్ మీడియాలోనూ మంచి మద్దతు లభిస్తోంది. ఎలాంటి వివాదాలకు చోటు ఇవ్వకుండా, ఎన్ని కల సమయ ంలోనే పోరాడాలనే ధోరణితో రవీందర్ యాదవ్ చేస్తున్న పర్యట నలు షాద్‌నగర్ రాజకీయాల్లో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టాయి.

## ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న

### - కొప్పుల మహేష్ రెడ్డి



**దోమ, ఆగస్టు 27 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** వికారాబాద్ జిల్లా దోమ మండలం గుండాల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన మరియు ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొని, గ్రామస్తులతో పార్టీ నాయకులతో కలిసి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ?ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ... “గుండాల్ గ్రామంలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంతో పాటు ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవం ఎంతో పవిత్రంగా జరిగింది. గ్రామంలో నూతన ఆలయ నిర్మాణం జరగడం, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఊరి ప్రజలందరూ ఐక్యంగా పాల్గొనడం ఎంతో సంతోషకరం. స్వామి వారి దివ్య ఆశీస్సులు గుండాల్ గ్రామ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, అందరూ ఆయురా రోగ్యాలతో, ఐశ్వర్యంతో తులతూగాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను. గ్రామాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఆధ్యాత్మిక భావన ఎంతగానో తోడ్పడుతుంది,” అని పేర్కొన్నారు. ?ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# పరిగిలో భగ్గుమన్న ‘కాంగ్రెస్’ అసంతృప్తి..

● ఒకే వర్గానికి కొమ్ముకాస్తున్న ఎమ్మెల్యే..

● బడా నేతల విస్మయం -- ముదురుతున్న వర్గపోరు

● కార్యకర్తలను కాదని.. ‘పారాచూట్’ నేతలకు పెద్ద పీట

● పార్టీ కోసం కష్టపడేది మేము.. పదవులేమో మీ వాళ్లకా..

● స్థానిక ఎమ్మెల్యే వైఖరిపై అసంతృప్తి వ్యక్తం చేసిన - పుట్ట గోపాల్



**చౌడాపూర్,ఆగస్టు 27 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** కష్టకాలంలో కాంగ్రెస్ జెండాను భుజాన మోసి, పార్టీకి అండగా నిలిచిన సీనియర్ కార్యకర్తలకు స్థానిక ఎమ్మెల్యే ఆయన అనుచరగణం పన్నుతున్న కుట్రలు ఇప్పుడు చౌడాపూర్ మండలంలో తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి. అధికార దాహంతో నిన్న గాక మొన్న పార్టీలోకి వచ్చి చేరిన ‘పారాచూట్’ నాయకులకు ఊడిగం చేస్తూ, దశాబ్దాలుగా పార్టీకి వెన్నుముకగా నిలిచిన సీనియర్లను స్థానిక ఎమ్మెల్యే దారుణంగా అవమానిస్తున్నారని కొత్తపల్లికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత పుట్ట గోపాల్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ.. పార్టీ పవర్ లోకి రాగానే స్థానిక ఎమ్మెల్యే చుట్టూ కొందరు స్వార్థపరులు, దళారులు చేరి వ్యవస్థను దారి తప్పిస్తున్నారని గోపాల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. “మా తాతల కాలం నుండి రక్తంలో కాంగ్రెస్ నింపుకుని పనిచేశాం. కేసులు ఎదుర్కొన్నాం, లాఠీ దెబ్బలు తిన్నాం. నాడు మేము రక్తం చిందించి పార్టీని గెలిపిస్తే.. నేడు ఎమ్మెల్యే క్రెడిట్ అంతా కొత్తగా వచ్చిన కోవర్టులకు ఇస్తున్నారు. పాత కార్యకర్తలను కనీసం మనుషులుగా కూడా గుర్తించకపోవడం ఎమ్మెల్యే చౌకబారు రాజకీయాలకు నిదర్శనం” అని ధ్వజమెత్తారు. ?ఈ తిరుగుబాటుతో చౌడాపూర్ మండల కాంగ్రెస్‌లో ఒక్కసారిగా కలకలం రేగడమే కాకుండా, స్థానిక ఎమ్మెల్యే వర్గంలో వణుకు మొదలైంది. సీనియర్లంతా ఒక్కటై నడవడానికి సిద్ధమవ్వడంతో రాజకీయాలు మరింత వేడెక్కాయి.

**- అవసరం తీరాక కరివేపాకులా తీసిపడేస్తారా?**

పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఊరూరా తిరిగి కార్యకర్తలను సమీకరించి జెండా మోసింది మేము. నాడు ఎమ్మెల్యేకి మా శ్రమ కావాలి.. కానీ అధికారంలోకి వచ్చాక మా ముఖం చూడటానికి కూడా మనస్సు రావడం లేదా? అని నిలదీశారు. స్థానిక నేతలు సొంత అజెండాలతో సీనియర్లను తొక్కిపెడుతున్నారని, పార్టీ సమావేశాల సమాచారం కూడా ఇవ్వకుండా రహస్యంగా నడిపిస్తూ తమను తీవ్రంగా అవమానిస్తున్నారని మండిపడ్డారు. నిన్నటిదాకా వేరే పార్టీలలో ఉండి కాంగ్రెస్‌ను తిట్టిన నాయకులకు ఎమ్మెల్యే పీటముడులు వేస్తున్నారు. తరతరాలుగా శ్రమించిన పాత కాంగ్రెస్ కుటుంబాలను ఎమ్మెల్యే తన స్వార్థం కోసం పూర్తిగా పక్కన పెట్టేశారు. సీనియర్లను అవమానించడం అంటే పార్టీ మూలాలను తవ్వేసుకోవడమే అన్నారు. ఈ అవమానాలను ఇకపై సహించేది లేదు. అధిష్ఠానం వద్దకే స్థానిక ఎమ్మెల్యే, నాయకుల చిట్టా తీసుకెళ్తాం.

**- ఎమ్మెల్యే అసమర్థతకు కార్యకర్తలే బలి.**

కష్టాల్లో ఉన్నప్పుడు అందరిని బ్రతిమిలాడిన ఎమ్మెల్యే, గెలిచాక తన నైజాన్ని బయటపెట్టుకున్నారు. ఒకే సామాజిక వర్గానికి కొమ్ముకాస్తూ, తరతరాలుగా పార్టీని నమ్ముకున్న వారిని తొక్కిపెడుతున్నారు” అని స్థానిక నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే అనుసరిస్తున్న ఈ ద్వంద్వ నీతి వల్ల రాబోయే రోజుల్లో పార్టీకి క్షేత్రస్థాయిలో తీవ్ర నష్టం వాటిల్లడం ఖాయమని హెచ్చరిస్తున్నారు.

**- కార్యకర్తలను అవమానిస్తే.. సాహించేది లేదు..**

కాంగ్రెస్ పార్టీ మాకు రాజకీయ వేదిక కాదు, అదొక నమ్మకం. ఆ నమ్మకాన్ని స్థానిక ఎమ్మెల్యే, ఆయన అనుచరులు దారుణంగా దెబ్బతీస్తున్నారు. నమ్ముకున్న కార్యకర్తలను రోడ్డున పడేసిన ఏ నాయకుడూ బాగుపడలేదు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే తన వైఖరిని మార్చుకోకపోతే, క్షేత్రస్థాయిలో తిరుగుబాటు తప్పదు. సీనియర్ల ఆగ్రహజ్వాలల్లో ఎమ్మెల్యే భవిష్యత్తు బూడిద కాక తప్పదు” అని పుట్ట గోపాల్ ఘాటుగా హెచ్చరించారు.

**- నియోజకవర్గ వ్యాప్తంగా ఇదే పరిస్థితేనా..**

అధికారంలోకి వచ్చామన్న ఆనందం కాంగ్రెస్ శ్రేణుల్లో ఏమాత్రం కనిపించడం లేదు. స్థానిక ఎమ్మెల్యే వ్యవహార శైలి, ఏకపక్ష నిర్ణయాలు ఇప్పుడు నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పునాదులను కదిలిస్తున్నాయి. కేవలం చౌడాపూర్ మండలంలోనే కాకుండా, నియోజకవర్గం నలుమూలలా ఇదే రకమైన వివక్ష కొనసాగుతోందని పార్టీ కోసం దశాబ్దాలుగా రక్తం చిందించిన బడా నేతలు, సీనియర్ కార్యకర్తలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు.

**- ఒకే వర్గానికి కొమ్ముకాస్తున్న ఎమ్మెల్యే..**

పార్టీ గెలుపు కోసం అన్ని వర్గాల ప్రజలు, కార్యకర్తలు రాత్రింబవళ్లు కష్టపడితే.. అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే మాత్రం ‘ఒకే వర్గానికి’ పెద్దపీట వేస్తూ పక్షపాత వైఖరిని ప్రదర్శిస్తున్నారని నియోజకవర్గ స్థాయి నాయకులు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. పదవులు, కాంట్రాక్టులు, చివరికి ప్రాధాన్యత ఇచ్చే విషయంలోనూ తన సొంత వర్గానికి, చుట్టూ ఉన్న స్వార్థపరులకే మొదటి పీట వేస్తున్నారని అసంతృప్తి జ్వాలలు వెల్లువెత్తుతున్నాయి.

## జై భీమ్ నగర్ కమిటీ హాల్ నిర్మాణంకు 20000వేల ఆర్థిక సహాయం అందచేసిన బిఆర్ ఎస్ యువ నాయకులు కట్ట సుందర్ బాబు,



**కుత్బుల్లాపూర్ : ఆగస్టు 26** జై బీమ్ నగర్ కమిటీ హాల్ నిర్మాణం కొరకు బి ఆర్ ఎస్ రాష్ట్ర యువనాయకులు కట్ట సుందర్ ను అధ్యక్షులు భాస్కర్ మరియు కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కట్ట సుందర్ జై భీమ్ నగర్ లో నిర్మాణంలో ఉన్న కమిటీ హాల్ పనులను పర్యవేక్షించి కమిటీ హాల్ నిర్మాణం కొరకు 20,000 ఇరవై వేల రూపాయలు నగదును కమిటీ సభ్యులకు అందజేసారు , కాలనీల అభివృద్ధి కోసం తన వంతు సహాయసహకారాలు ఎల్లపుడు ఉంటాయని తెలియజేయడం జరిగింది.

# పొలంపల్లిలో పెద్ద చెరువు మత్తడి వద్ద చెట్ల తొలగింపు



**చేగుంట ఆగస్టు 26**
చేగుంట మండలంలోని పొలంపల్లి గ్రామలో పెద్ద చెరువు మత్తడి పోచమ్మ వద్ద అలుగు అడ్డంగా ఉన్న చెట్లను తొలగించారు. గ్రామ సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మి స్వామి, ఇరిగేషన్ వర్క్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో భానుచందర్ సహకారంతో అలుగు వద్ద అడ్డంగా ఉన్న చెట్లను తొలగించారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ తన గ్రామ ప్రజలు, రైతుల భద్రత కోసమే చెరువులు, కుంటలను కాపాడాలని అన్నారు. చెరువులను ఆక్రమిస్తే, చెట్లను నరికితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గ్రామంలోని చెరువులు, కుంటలను నెలకు రెండుసార్లు అయినా ఇరిగేషన్ అధికారులు పరిశీలించాలని కోరారు.

# చేగుంటలో ఘనంగా మిలాద్ ఉన్ నబీ ర్యాలీ



**చేగుంట, ఆగస్టు 26**
చేగుంట మండల కేంద్రంలోపవిత్ర మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా చేగుంట పట్టణంలో ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో చేగుంట ఏఎంసీ డైరెక్టర్ మహమ్మద్ మొజామిల్ పాల్గొన్నారు.ఈ ర్యాలీతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. ర్యాలీలో చిన్నారులు, యువకులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రవక్త మహమ్మద్ బోధించిన శాంతి, సోదరభావం, ప్రేమ, మానవత్వం, పరస్పర గౌరవం వంటి విలువలను ప్రజలకు చాటుతూ ర్యాలీ కొనసాగింది.ఈ కార్యక్రమంలో మహమ్మద్ సల్మాన్, మస్జీద్ సదర్ మహమ్మద్ షకీల్, నాయబ్ సదర్ మహమ్మద్ రహీముద్దీన్, కమిటీ సభ్యులు షేక్ గౌస్, మహమ్మద్ జలీల్, మహమ్మద్ ఆరిఫ్, మస్జీద్ ఇమామ్ అన్వర్ ఉల్ హాక్, అజీమ్, మొజామ్మిల్ పాల్గొన్నారు.

# స్మార్ట్ ఫోన్ సైబర్ సెక్యూరిటీపై పరిశోధనకు పీహెచ్.డీ.


**పటాన్‌చెరు, ఆగస్టు 26**
హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ లోని, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థి కోక విజయ్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'స్మార్ట్ ఫోన్లలో ఇన్ స్టాలేషన్ అనంతర సైబర్ దాడులను గుర్తించి, వాటి ప్రభావాన్ని తగ్గించే అనుకూల వ్యవస్థ'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. కిరీట్ ముప్పవరం బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సిద్ధాంత వ్యాసం, అప్లికేషన్ ఇన్ స్టాలేషన్ తరువాత తలెత్తే కొత్త ముప్పుల నుంచి ఆండ్రాయిడ్ స్మార్ట్ ఫోన్ భద్రతను బలోపేతం చేయడంపై దృష్టి




సారిస్తుందని తెలియజేశారు. ఈ పరిశోధన, నకిలీ అప్లికేషన్లు, మ్యాన్-ఇన్-ది-డిస్క్ దాడులు, రీప్యాకేజింగ్, ప్రివిలేజ్ ఎస్కలేషన్, యూఐ స్పూఫింగ్ వంటి ముప్పులను నిజ సమయంలో గుర్తించడానికి, ప్రవర్తనా పర్యవేక్షణ, మెషిల్ లెర్నింగ్, రిస్క్-ఆధారిత ప్రతిస్పందన యంత్రాంగాలను మిళితం చేసే ఒక అనుకూల భద్రతా ఫ్రేమ్ వర్కును అభివృద్ధి చేసిందన్నారు. ప్రతిపాదిత పద్ధతులు నకిలీ-యాప్ గుర్తింపులో 95.83 శాతం ఖచ్చితత్వాన్ని, దాడి గుర్తింపులో 97.33 శాతం ఖచ్చితత్వాన్ని సాధించగా, డైనమిక్ సెక్యూరిటీ అసెస్ మెంట్ ఫ్రేమ్ వర్కు 94.7 శాతం గుర్తింపు ఖచ్చితత్వాన్ని నమోదు చేసి, ఇన్ స్టాలేషన్ తరువాత జరిగే విజయవంతమైన దాడులను గణనీయంగా తగ్గించినట్టు వివరించారు.ఈ పరిశోధనను బెంచ్ మార్క్ డేటాసెట్లను ఉపయోగించి ధృవీకరించారని, ఇది కనిష్ట వనరుల వినియోగంతో మెరుగైన దాడి నివారణను ప్రదర్శించి, వనరుల కొరత ఉన్న స్మార్ట్ ఫోన్లలో ఆచరణాత్మక వినియోగానికి దాని సామర్థ్యాన్ని ప్రస్ఫుటీకరిస్తోందన్నారు.డాక్టర్ విజయ్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర ఎస్.మహబూబ్ బాషా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పదవులో కొత్త సర్పంచులు.. యాప్ లో పాత సర్పంచుల వివరాలు

- డిజిటల్ సమాచారంలో అప్‌డేట్ లోపం
- అప్‌డేట్ కాని పంచాయతీ డిజిటల్ సమాచారం..
- అధికారుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనం
- తక్షణమే వివరాలు మార్చాలి..




**పరిగి, ఆగస్టు 27 ( తెలంగాణ డైలి న్యూస్ ) :**
గ్రామీణ ప్రాంత ప్రజలకు స్థానిక పాలనను చేరువ చేసేందుకు, గ్రామ పంచాయతీ ప్రతినిధుల వివరాలను త్వరితగతిన అందించేందుకు రూపొందించిన పంచాయతీ యాప్‌లో ప్రభుత్వ యంత్రాంగం వైఖరి స్పష్టంగా కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. పాత సర్పంచుల పదవీకాలం పూర్తి కావడం, నూతన సర్పంచులు గ్రామ పాలనా బాధ్యతలు స్వీకరించడం అన్నీ పూర్తి అయినప్పటికీ, డిజిటల్ మాధ్యమంలో మాత్రం ఇప్పటికీ పాత ప్రజాప్రతినిధుల వివరాలే దర్శనమిస్తున్నాయి. వికారాబాద్ జిల్లా పరిగి మండలంలో ఏ గ్రామంలో చూసిన పాత సర్పంచుల వివరాలు ఉన్నాయి తప్ప ఏ ఒక్క గ్రామంలో కూడా కొత్త సర్పంచ్ వివరాలు ఎక్కడ పొందుపరచలేదంటూ విమర్శలు వెలువెత్తుతున్నాయి. గ్రామంలోని అత్యవసర పనులు, మౌలిక వసతుల సమస్యలు, ప్రభుత్వ పథకాల సమాచారం కోసం స్థానిక ప్రజాప్రతినిధులను సంప్రదించాలనుకుంటున్న గ్రామస్థులకు తీవ్ర నిరాశే ఎదురవుతోంది. ప్రజలు సదుపాయం కోసం యాప్ ఓపెన్ చేసి అందులో ఉన్న నంబర్లకు ఫోన్ చేస్తే, పదవిలో లేని పాత సర్పంచులు మాట్లాడుతున్నారు. దీనితో ఇటు ప్రజలు, అటు పాత ప్రజాప్రతినిధులు ఇద్దరూ ఇబ్బందులకు గురవుతున్నారు. పాలనను పారదర్శకంగా మార్చేందుకు సాంకేతికతను ఉపయోగిస్తున్నామని ప్రచారం చేసుకోవడమే తప్ప, రోజువారీ సమాచారాన్ని సరిచూసుకోవడంలో సంబంధిత సిబ్బంది విఫలమయ్యారు.

**- కొత్త సర్పంచుల అసహనం,**
ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికై బాధ్యతలు స్వీకరించిన కొత్త సర్పంచులు ఈ పరిస్థితిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ అధికారిక యాప్‌లోనే తమ పేర్లు లేకపోవడం పట్ల వారు తీవ్ర అభ్యంతరం తెలుపుతున్నారు. ?సమస్యల పరిష్కారంలో అడ్డంకులు ప్రజలు నేరుగా తమను సంప్రదించలేకపోవడం వల్ల గ్రామాల్లో అభివృద్ధి పనులు, అత్యవసర సమస్యల పరిష్కారం ఆలస్యమవుతోందని కొత్త సర్పంచులు వాపోతున్నారు.కొత్తగా బాధ్యతలు చేపట్టిన సర్పంచుల పేర్లు, వారి స్వంత ఫోన్ నంబర్లు, పంచాయతీ కార్యాలయ చిరునామాలను సమాచార వ్యవస్థలో నమోదు చేయడంలో సంబంధిత పంచాయతీరాజ్ సిబ్బంది తీవ్ర అలసత్వం వహించారు. ప్రజలకు పాలనను చేరువ చేయాల్సిన బాధ్యత కలిగిన యంత్రాంగం ఈ విధంగా వ్యవహరించడం పట్ల గ్రామీణులు, కొత్త సర్పంచులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సాంకేతిక వ్యవస్థలను సక్రమంగా నిర్వహించకపోతే వాటిని ప్రారంభించడం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదని వారు స్పష్టం చేస్తున్నారు.

**అధికారుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనం**
కొత్తగా బాధ్యతలు చేపట్టిన సర్పంచుల పేర్లు, వారి స్వంత ఫోన్ నంబర్లు, పంచాయతీ కార్యాలయ చిరునామాలను సమాచార వ్యవస్థలో నమోదు చేయడంలో సంబంధిత పంచాయతీరాజ్ సిబ్బంది తీవ్ర అలసత్వం వహించారు. ప్రజలకు పాలనను చేరువ చేయాల్సిన బాధ్యత కలిగిన యంత్రాంగం ఈ విధంగా వ్యవహరించడం పట్ల గ్రామీణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సాంకేతిక వ్యవస్థలను సక్రమంగా నిర్వహించకపోతే వాటిని ప్రారంభించడం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదని వారు స్పష్టం చేస్తున్నారు.

**- తక్షణమే వివరాలు మార్చాలి**
ఇప్పటికైనా ఉన్నతాధికారులు తక్షణమే దృష్టి సారించాలి. సాంకేతిక మాధ్యమాల నుండి పదవి కాలము ముగిసిన పాత సర్పంచుల వివరాలను పూర్తిగా తొలగించాలి. ప్రస్తుతం బాధ్యతల్లో ఉన్న నూతన సర్పంచుల పేర్లు, ఫోన్ నంబర్లు వెంటనే చేర్చాలి. ప్రజలకు సరైన సమాచారం అందించి, గ్రామాల్లో సుపరిపాలన సాగేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# పరిగిలో ఘనంగా మిలాద్-ఉన్-నబీ వేడుకలు..

**- ఆధ్యాత్మిక శోభతో భారీ ర్యాలీ**

**?పరిగి, ఆగస్టు 27 ( తెలంగాణ డైలి న్యూస్ ) :**
వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో మిలాద్-ఉన్-నబీ వేడుకలను ముస్లిం సోదరులు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించారు. మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని పట్టణవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. ప్రవక్త అందించిన దివ్య సందేశాలను, ఆయన చూపిన శాంతి మార్గాన్ని స్మరించుకుంటూ ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. ఈ శుభసందర్భాన్ని పురస్కరించుకుని పట్టణంలో భారీ ఆధ్యాత్మిక ర్యాలీని కన్నులపండువగా నిర్వహించారు. స్థానిక చారిత్రక జామే మసీదు నుంచి అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో ఈ శోభాయాత్ర ప్రారంభమైంది. పవిత్ర ప్రార్థనలు, భక్తి నినాదాల నడుమ సాగిన ఈ ర్యాలీ కొడంగల్ చౌరస్తా మీదుగా ప్రముఖ అంబేద్కర్ చౌరస్తాకు చేరుకుంది. అక్కడి నుంచి ప్రధాన వీధుల గుండా గాంధీ చౌక్ వరకు అత్యంత ఘనంగా కొనసాగింది. ?ఈ ర్యాలీలో పరిగి పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు, యువకులు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ర్యాలీ పొడవునా ఒకరికొకరు మిలాద్-ఉన్-నబీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ, ప్రేమానురాగాలను పంచుకున్నారు. శోభాయాత్ర సాగిన ప్రధాన మార్గాలన్నీ భక్తుల రాకతో కిక్కిరిసిపోయాయి. ర్యాలీకి వచ్చే భక్తులు, ప్రజల కోసం నిర్వాహకులు మార్గమంతటా తాగునీరు,



మజ్జిగ పంపిణీతో పాటు ప్రత్యేక ఏర్పాట్లను కల్పించారు.?ర్యాలీ సాగినంత మేరా పట్టణ వీధులన్నీ పండుగ శోభతో మైమరిపించాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. సమాజంలో శాంతి, సద్భావన, ఐక్యత మరియు మానవత్వంతో కూడిన సోదరభావాన్ని పెంపొందించడమే మహమ్మద్ ప్రవక్త జీవిత సందేశమని పేర్కొన్నారు. ప్రవక్త అడుగుజాడల్లో నడుస్తూ ప్రతి ఒక్కరూ పరస్పర ప్రేమానురాగాలతో మెలగాలని పిలుపునిచ్చారు. ఎలాంటి అసౌకర్యం కలగకుండా, సర్వమత సౌభ్రాతృత్వానికి ప్రతీకగా మిలాద్-ఉన్-నబీ వేడుకలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా పూర్తయినట్లు తెలిపారు.

# పాశమైలారం లో ఘనంగా త్రిశక్తి దుర్గాభవాని దేవి ప్రతిష్ఠాపన మహోత్సవాలు

**పటాన్‌చెరు , ఆగస్టు 26:** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని పాశమైలారం శ్రీశ్రీ శ్రీ త్రిశక్తి దుర్గాభవాని దేవి ప్రతిష్ఠాపన మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ మహోత్సవాల్లో భాగంగా బుధవారం మొదటి రోజు కార్యక్రమాలు వైభవంగా జరిగాయి.ఈ నెల 26 నుంచి 28వ తేదీ వరకు కొనసాగనున్న ప్రతిష్ఠాపన కార్యక్రమాలకు భక్తులు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. తొలిరోజు ఉదయం 8 గంటల నుంచి వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. అమ్మవారి అనుగ్రహం కోసం భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మహోత్సవాల్లో భాగంగా గురువారం ఆగస్టు 27 ఉదయం 8 గంటల నుండి రెండో రోజు కార్యక్రమాలు



కొనసాగనున్నాయి. ఆవాహిత దేవతా పూజలు, మండప పూజలు, వివిధ హోమ కార్యక్రమాలతో పాటు అమ్మవారి ప్రతిష్ఠాపనకు సంబంధించిన ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఆగస్టు 28న శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి మూడో రోజు కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా బ్రాహ్మణోత్తములు నిర్ణయించిన సుముహూర్తము ఉదయం 8 గంటల 13 నిమిషములకు శ్రీ త్రిశక్తి దుర్గాభవాని దేవి ప్రాణ ప్రతిష్ఠ జరుగుతుందని ప్రతిష్టాపనకు సంబంధించిన ప్రధాన పూజా కార్యక్రమాలు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు అనంతరం మధ్యాహ్నం 12:30 గంటలకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే ఈ మహోత్సవాల్లో భక్తులు, పొందాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

# వచ్చే నెలలో కొత్త పింఛన్ల మంజూరు!
## – దరఖాస్తు చేసుకొనేందుకు ఆరు రోజులే గడువు

**హైదరాబాద్ :**తెలంగాణలో చేయూత పథకం కింద కొత్త పిం ఛనుదారుల ఎంపిక ప్రక్రియ వచ్చే నెల నుంచి ప్రారంభం కానుంది. పింఛను దరఖాస్తులకు గడువు ఈ నెలాఖరుతో ముగుస్తుంది. సెప్టెం బరు 1 నుంచి క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహి ంచాలని రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) అన్ని జిల్లాల అధికారులకు తెలియజేసింది. అర్హత కలిగిన వారందరికీ పెన్షన్ సాయం అందేలా ఎంపిక చేయాలని అధికారులు భావిస్తున్నారు. తండాలు, గూడేలు, మారు మూల గిరిజన ఎస్సీ కాలనీలు, పట్టణ ప్రాంతా ల్లోని మురికివాడలకు దరఖాస్తుదారులపై ప్రత్యే క దృష్టి సారించాలని నిర్ణయించింది. మరో 2,00,000 దరఖాస్తులు వస్తాయని అంచనా : కొత్త పెన్షన్ కోసం ఈ నెల 9 నుంచి దరఖాస్తుల ప్రక్రియ మొదలైంది. మంగళవారం వరకు 3,03,066 మంది అర్జీలు పెట్టుకున్నారు. ఇంకా ఆరు రోజుల గడువు ఉండగా మరో రెండు లక్షల దరఖాస్తులు వస్తాయని సెర్ప్ అంచనా. 2.5 లక్షల మందికి కొత్తగా పెన్షన్లు అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం సెర్ప్ సంస్థ తెలిపింది. ఈ మేరకు గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, పట్టణాల్లో బిల్ కలెక్టర్లు, వార్డు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎంపిక ప్రక్రియలో మహిళా సంఘాల సాయం చేయాలని సెర్ప్ సూచించింది. క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం అధికారుల నివేదికలు మండల, పట్టణాల ద్వారా జిల్లా కలెక్టర్లకు, అక్కడి నుంచి సెర్ప్ ప్రధాన కార్యాలయానికి చేరుకుంది. వాటిని పరిశీలించి సీఈవో కొత్త లబ్ధిదారులను ఖరారు చేస్తారు.ఆన్‌లైన్ అప్లికేషన్ ప్రక్రియ వేగవంతం : చేయూత పింఛను దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను వేగవంతం చేశామని డిప్యూటీ కమిషనర్ కె. శ్రీనివాసరావు తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ం 25 మంది ఆపరేటర్లతో ఆప్రక్రియలో మహిళా సంఘాల సాయం చేయా న్‌లైన్‌లో ప్రారంభమైన దరఖాస్తుల ప్రక్రియను ముమ్మరం చేశామని ఆయన చెప్పారు. ఇప్పటివరకు 2,600 దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ప్రాసెస్ చేశామన్నారు. 1,660 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని, విచారణ పూర్తి చేసిన తర్వాత ఎప్పటికప్పుడు దరఖాస్తుదారుల నుంచి అవసరమైన సేకరిస్తున్నామని ఆయన వెల్లడించారు.



# ధరణితోనే అనేక భూ సమస్యలు..
## గత ప్రభుత్వంపై వీహెచ్ ఫైర్

**హైదరాబాద్, ఆగస్టు 26:** గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రభుత్వ సలహాదారుడు వి.హనుమంతరావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. (బుధవారం) గాంధీభవన్‌లో ప్రజలతో నిర్వహి ంచిన ముఖాముఖి కార్యక్రమంలో వీహెచ్ పాల్గొన్నారు. ప్రజలు, కార్యకర్తల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ప్రగతి భవన్‌ను కట్టి ప్రజల సమస్యలను చెప్పుకోవడానికి అవకాశాలు ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ప్రగతి భవన్‌ను ప్రజా భవన్‌గా మార్చి ప్రజా సమస్యల పరిష్కార కేంద్రంగా మార్చారని తెలిపారు. గాంధీభవన్ కూడా ప్రజల సమస్యల పరిష్కార వేదిక అయ్యేలా ముఖాముఖీ కార్యక్రమం చేపట్టారని చెప్పారు. ముఖాముఖి కార్యక్రమంలో.. భూములకు సంబంధించిన సమస్యలే ఎక్కువగా తన దృష్టికి వచ్చినట్లు వీహెచ్ తెలిపారు. పటేల్ పట్వారి విధానం వల్ల భూ సమస్యలు తక్కువగా ఉండేవన్నారు. గత ప్రభుత్వం.. ధరణితో పాటు అనేక సమస్యలు తీసుకోనివచ్చిందని వ్యాఖ్యానించారు. నాడు ఇందిరా గాంధీ పంచిన భూములను మళ్లీ భూస్వాములు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారని తెలిపారు. రిజిస్ట్రేషన్ ఆఫీసులో తప్పిదాలు జరుగుతున్నాయని.. రెవెన్యూ శాఖ మంత్రి పటిష్ట చర్యలు తీసుకోవాలని వి.హనుమంతరావు సూచించారు.వన్ నేషన్ వన్ ఎలక్షన్‌తో నరేంద్ర మోదీ నాలుగోసారి ప్రధాని అవ్వాలని చూస్తున్నారని వీహెచ్ అన్నారు.



# మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలం

**హైదరాబాద్ :**మహిళా సమానత్వ దినోత్సవం సందర్భంగా ప్రతి మహిళకు సమాన హక్కులు, సమాన అవకాశాలు, సమాన గౌరవం దక్కే సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పిలుపునిచ్చారు. మహిళా సమానత్వం అనేది కేవలం ఒక నినాదంగా కాకుండా ఆచరణలో కనిపించాల్సిన అంశమని అన్నారు. మహిళల సాధికారతతోనే ప్రతి కుటుంబం, సమాజం మరింత అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు.మహిళల సంక్షేమం, సాధికారత కోసం అనేక పథకాలు అమలు చేస్తామని ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో విఫలమైందని పువ్వాడ అజయ్ కుమార్ విమర్శించారు. మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మాటలకే పరిమితం చేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను మోసం చేసిందని ఆరోపించారు.మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తామని, కుటుంబాలపై ఆర్థిక భారాన్ని తగ్గిస్తామని, యువతులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, మహిళల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తామని కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చిందని, హామీల అమలులో స్పష్టత లేకపోవడం, పూర్తిగా విస్మరించిన నేపథ్యంలో మహిళలు తీవ్ర నిరాశకు గురవుతున్నారని అన్నారు.గతంలో మహిళల సంక్షేమం, భద్రత, ఆర్థిక సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ అనేక కార్యక్రమాలు అమలు చేసిన ఘనత కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఉందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. మహిళలకు కేవలం పథకాలు ప్రకటించడం కాకుండా వాటిని సమర్థవంతంగా అమలు చేసి, వారి జీవితాల్లో నిజమైన మార్పు తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.




# ఆధారాలు చూపించి ఓటు నిలుపుకోండి

**హనుమకొండ:** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)కు సంబంధించి తుది దశ ప్రక్రియ హనుమకొండ జిల్లాలో వేగవంతమైంది. మ్యాపింగ్ కాని వారితో పాటు అనామలిస్ (స్పష్టమైన గుర్తింపు లేని ఓటర్లు) జాబితాలో చేరిన ఓటర్లకు బీఎల్‌వోల ద్వారా నోటీసులు జారీ చేస్తున్నారు. జిల్లాలోని వరంగల్ పశ్చిమ, పరకాల అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని లక్షలాది ఓటర్ల వివరాలను పరిశీలించగా వేలాది మంది ఓటర్ల డేటాలో వ్యత్యాసాలు ఉన్నట్లు అధికారులు గుర్తించా రు. బీఎల్‌వోల ద్వారా నోటీసులు అందుకుంటున్న వారు ఈ నెల27 నుంచి నిర్ణీత గడువు లోగా తగిన ఆధారాలు చూపించాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు.మ్యాపింగ్ కాని, ఆధారాలు సరిగ్గాలేని ఓటర్లకు ఇళ్ల వద్దకే వచ్చి బీఎల్‌వోలు నోటీసులు అందజేస్తున్నారు. 01-07-1987లోపు జన్మించిన వారు నోటీసులు అందుకుంటే 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒక గుర్తింపు కార్డు చూపిస్తే సరిపోతుంది. 1987 నుంచి 2004 మధ్యలో జన్మించిన వారు తప్పకుండా నోటీసు అందు కున్న వ్యక్తితో పాటు తల్లి లేదా తండ్రికి చెంది న గుర్తింపు కార్డు అందించాల్సి ఉంటుందని అధికారులు స్పష్టం చేస్తున్నారు. సవరణలు, ఆధారాల స్వీకరణ ప్రక్రియ 19 సెప్టెంబరు 2026తో ముగుస్తుంది. క్షేత్రస్థాయి పరిశీలన తర్వాత 19 అక్టోబరు 2026న తుది ఓటరు జాబితా విడుదల కానుంది. 12 రకాల గుర్తింపు కార్డులు ఇవే..నోటీసులు పొందిన ఓటర్లు 12రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకదానిని బీఎల్‌వోకి లేదా తహసీల్దార్ కార్యాలయంలో చూపించి తమ ఓటును సరిచేసుకోవాల్సి ఉం టుంది. 1. ఆధార్ కార్డు, 2. భారత పాస్‌పోర్ట్, 3. పాన్ కార్డ్, 4. డ్రైవింగ్ లైసెన్స్, 5. ప్రభుత్వ ఉద్యోగి గుర్తింపు కార్డు, 6. బ్యాంకు లేదా పోస్టాఫీస్ పాస్‌బుక్, 7. మహాత్మా గాంధీ ఉపాధి హామీ జాబ్ కార్డ్, 8. కార్మిక శాఖ జారీ చేసిన హెల్త్ ఇన్సూరెన్స్ కార్డ్, 9. పింఛను బుక్, 10. ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల గుర్తింపు కార్డ్, 11. రైతు పాస్‌బుక్ లేదా పట్టాదార్ పాస్‌బుక్, 12. ఎన్పీఆర్ స్మార్ట్ కార్డ్ లను అధికారులకు చూపించాల్సి ఉంటుంది. 132,070 మందికి నోటీసులుజిల్లాలోని వరంగల్ పశ్చిమ, పరకాల ని యోజకవర్గాల్లో మొత్తం 483 పోలింగ్ బూత్‌లు ఉండగా, 407,317 మంది ఓటర్లు ఉన్నట్లు ఈనెల 17తేదీన అధికారులు ఓటర్ల ముసాయిదాను విడుదల చేశారు. ఈ జాబితాలో 132,070 మందికి అధికారులు నోటీసులు అందించనున్నారు. మంగళవారం నాటికి 1821 మందికి బీఎల్‌వోలు నోటీసులు అందజేశారు. నోటీసులు అందుకున్నవారికి నిర్ణీత సమ యం కేటాయిస్తారు. ఆ గడువులోపు ఆధారాలు చూపకుంటే ఓటుహక్కును కోల్పోతారు. ఆ తర్వాత ఆధారాలు తీసుకువచ్చిన అక్టోబరు 15 తర్వాత కొత్త దరఖాస్తులకు ఫారం-6, సవరణలు, పోలింగ్ కేంద్రం మార్పుకు ఫారం-8, అభ్యంతరాల కోసం ఫారం-7 ద్వారా సమర్పి ంచాల్సి ఉంటుంది.సెప్టెంబరు 19 తేదీలోపు ఆధారాలు అందించాలి..ఎన్.రవి, (అదనపు కలెక్టర్, హనుమకొండ)ఎస్ఐఆర్ ప్రక్రియను గడువులోగా పూర్తిచేయాలని ఇటీవల సమీక్షలో కలెక్టర్ ఆదేశించారు. నోటీసులు పొందిన ఓటర్లు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే తగిన ఆధారాలతో స్పందించాలి. లేకుంటే అక్టోబరు 19న ప్రచురించే తుది ఓటరు జాబితా నుంచి ఓటు హక్కు తొలగించబడే అవకాశం ఉందని స్పష్టం చేశారు.అనామలిస్ అంటే ఏమిటీ? ఎన్యూమరేషన్ ప్రక్రియలో సరిగా వివరాలు నమోదు కాకపోవడం ద్వారా అనామలిస్ సమస్య తలెత్తింది. ఇంటి పేరు, తండ్రి లేక భర్త పేర్లు తప్పుగా ఉండటం, లేదా వయస్సు నమోదులో వ్యత్యాసాలు ఉండటం చేత, పాతికేళ్ల కిందట వేసిన ఓటుకి, ప్రస్తుత ఓటుకి సంబంధించి సరైన లింక్ లేదా ఆధారాలు చూపకపోవడం, 2002లో ఎక్కడ ఓటు ఉందో చెప్పకపోవడం, తల్లిదండ్రుల వివరాలు ఇవ్వకుండా ఎన్యూమరేషన్ ఫారాన్ని అసంపూర్తిగా నింపి బీఎల్‌వోలకు అప్పగించిన వారిని ఈ అనామలిస్ విభాగంలో చేర్చారు.



# వేగంగా ఎస్ఎల్బీసీ పనులు - రంగంలోకి అత్యాధునిక త్రీఆర్మ్ బూమర్ యంత్రం

**శ్రీశైలం:** ప్రమాదం తర్వాత ఆగిపోయిన ఎస్ఎల్బీసీ పనులు తిరిగి గాడిన పడ్డాయి. పూర్తి భద్రతా చర్యలతో పున:ప్రారంభమై, ఇప్పుడు కీలక దశకు చేరుకున్నాయి. ప్రమాదం జరిగిన షీర్ జోన్‌కు సమాంతరంగా చేపట్టిన బైపాస్ సొరంగం తవ్వకం పూర్తయింది. జపాన్ నుంచి తెప్పించిన అత్యాధునిక త్రీ ఆర్మ్ బూమర్ ద్వారా పనులు మరింత వేగవంతం అవుతాయని అంటున్నారు. 2028 మే లక్ష్యాన్ని చేరుకునేలా సొరంగం పనులను మరింత వేగవంతం చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.ప్రత్యేక బృందంతో పర్యవేక్షణ : శ్రీశైలం ఎడమ గట్టు కాల్వ (ఎస్ఎల్బీసీ) సొరంగం పనులు మళ్లీ వేగం పుంజుకుంటున్నాయి. గతంలో జరిగిన ప్రమాదం అనంతరం కొంతకాలం నిలిచిపోయిన పనులను రాష్ట్ర ప్రభుత్వం కొద్ది నెలల క్రితం తిరిగి ప్రారంభించింది. సొరంగం పనులను పూర్తి చేయడంలో వేగంతో పాటు భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. సొరంగం పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. సైన్యంలో సొరంగాల నిర్మాణంలో పనిచేసిన నిపుణుడు కల్నల్ పరీక్షిత్ మెహ్రా ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో భౌగోళిక పరిస్థితులను పూర్తిగా అంచనా వేసిన తర్వాతే ముందుకు వెళ్లేలా చర్యలు చేపడుతున్నారు. బైపాస్ టన్నెల్ పనులు పూర్తి : నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో హెలీబోర్న్ సర్వే నిర్వహించారు. సర్వే ద్వారా గుర్తించిన భౌగోళిక పరిస్థితులు, రాతి పొరలు, షీర్‌జోన్లకు అనుగుణంగా తవ్వకాలు చేపడుతున్నారు. చీఫ్ ఇంజినీర్ శ్రీనివాసరెడ్డి, ఇంజినీర్లు తగిన జాగ్రత్తలు తీసుకొని పనులు సాఫీగా సాగేలా చూస్తున్నారు. గతంలో ప్రమాదం జరిగిన ప్రాంతానికి సమాంతరంగా తవ్విన బైపాస్ టన్నెల్ పనులు పూర్తయ్యాయి. తాజాగా ప్రధాన సొరంగం పనులు ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని దాటి ముందుకు సాగుతున్నాయి. షీర్ జోన్ ప్రాంతంలో సుమారు 12 మీటర్ల మేర తవ్వకానికి దాదాపు 20 రోజుల సమయం పట్టింది. ఆ తర్వాత మరో 3.5 మీటర్ల మేర తవ్వకం పూర్తయింది. ప్రస్తుతం గట్టి రాతి ప్రాంతం ఎదురవుతుండటంతో పనులు కొంత సులభంగా సాగుతున్నాయని ఇంజినీర్లు చెబుతున్నారు. ప్రమాదం తర్వాత ఇప్పటి వరకు సుమారు 500 మీటర్ల మేర సొరంగం తవ్వకం పూర్తయింది. ఇంకా దాదాపు 9.2 కిలోమీటర్ల సొరంగం తవ్వాల్సి ఉంది.అత్యాధునిక జపాన్ యంత్రం సహాయంతో : సొరంగం పనుల వేగాన్ని మరింత పెంచేందుకు అత్యాధునిక త్రీఆర్మ్ బూమర్ యంత్రాన్ని రంగంలోకి దించారు. జపాన్ నుంచి సుమారు రూ.15 కోట్ల వ్యయంతో ఈ యంత్రాన్ని తీసుకొచ్చారు. ఇప్పటివరకు సొరంగం ఎగువ, దిగువ భాగాల్లో విడివిడిగా తవ్వకాలు చేపట్టాల్సి వచ్చేది. త్రీఆర్మ్ బూమర్ అందుబాటులోకి రావడంతో ఒకేసారి పూర్తి భాగాన్ని తవ్వే అవకాశం ఏర్పడింది. సుమారు 10 మీటర్ల వ్యాసంతో సొరంగం తవ్వే సామర్థ్యం ఈ యంత్రానికి ఉంది. సోమవారం రాత్రి నుంచే త్రీ ఆర్మ్ బూమర్‌తో తవ్వకం ప్రారంభించారు. ఇప్పటివరకు ఔట్ లెట్ వైపు నుంచి సాగిన పనులతో పాటు తాజాగా ఇన్ లెట్ వైపు నుంచి తవ్వకాలు ప్రారంభమయ్యాయి. ఇరువైపులా కలిపి రోజుకు సుమారు 17 మీటర్ల మేర సొరంగం తవ్వాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.మరో బూమర్? కోసం కూడా ఆర్డర్ : పనుల వేగాన్ని కొనసాగించేందుకు మరో త్రీఆర్మ్ బూమర్‌ను సెప్టెంబర్ నెలాఖరు నాటికి అందుబాటులోకి రానుంది. అత్యవసర పరిస్థితుల్లో ప్రత్యామ్నాయంగా ఉపయోగించేందుకు మూడో బూవర్‌కు ఆర్డర్ ఇచ్చారు. ఎస్?ఎల్?బీసీ సొరంగం పనులను 2028 మే నాటికి పూర్తి చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా పనులను వేగవంతం చేస్తున్నారు. త్రీఆర్మ్ బూమర్ల వినియోగం పెరగడంతో ఇకపై తవ్వకాల వేగం మరింత పెరుగుతుందని



# పాలిటెక్నిక్ కాలేజీల విలీనం వెనుక రేవంత్ రెడ్డి భారీ కుట్ర..




రాష్ట్రంలో మరో భారీ కుంభకోణానికి సీఎం రేవంత్ రెడ్డి తెర తీశారు. కొద్ది రోజులుగా పాలిటెక్నిక్ కాలేజీల విలీనం వద్దని ఉద్యార్థులు రోడ్లపై కొచ్చి ఉద్యమిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం అనేక అనుమానాలకు తావిచ్చింది. స్కిల్ యూనివర్సిటీలో పాలిటెక్నిక్ విలీనం వెనుక సీఎం రేవంత్ రెడ్డి భారీ కుట్రకు వ్యూహ రచన చేశారు. దీనిపై తెలుగు స్క్రైబ్ పరిశీలనలో దిమ్మదిరిగే విషయాలు బయటపడటం కలకలం రేపింది.రూ. 30,000 కోట్ల విలువైన 60 పాలిటెక్నిక్ కాలేజీల భూములను కాజేసేందుకే రేవంత్ ప్లాన్ చేసినట్లు తెలిసింది. గత 2 వారాలుగా పాలిటెక్నిక్ విద్యార్థులు రోడ్ల మీదకెక్కి జీవో 97ను రద్దు చేయాలని ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే. ఇంత జరుగుతున్నా మొండిపట్టుదలకు పోయిన రేవంత్.. జీవో 97పై కమిటీ వేసి డైవర్షన్ డ్రామా మొదలు పెట్టారు. పాలిటెక్నిక్ కాలేజీ 1923లో నిజాం హయాంలోనే మాసబ్‌ట్యాంక్ వద్ద ప్రారంభమైంది.103 ఏళ్లుగా పేద విద్యార్థులకు తక్కువ ఫీజులో అత్యున్నత విద్యను అందిస్తున్నది.మరోవైపు వందల కోట్లతో ప్రారంభించిన రేవంత్ బ్రెయిన్‌చైల్డ్ స్కిల్ వర్సిటీ అట్టర్ ఫ్లాప్ గా మారింది.ఈ నేపథ్యంలో ఒకే దెబ్బకు రెండు పిట్టలు అని భావించిన సీఎం జీవో 97 పేరుతో విలీనం ప్లాన్ చేశాడు. వేల కోట్ల రూపాయల కాలేజీ భూములను కాజేస్తూ.. తన స్కిల్ వర్సిటీని విద్యార్థులపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కరీంనగర్ లాంటి నగరాల్లో మెయిన్ రోడ్ కాలేజీ భూములపై రేవంత్ కన్నుపడింది. మొన్న హెచ్‌సీయూ 400 ఎకరాలు.. నిన్న ఉర్దూ వర్సిటీ 50 ఎకరాలు.. నేడు పాలిటెక్నిక్ భూములు ఇలా విలువైన భూములను కొల్లగొట్టేందుకు పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నట్లు తెలిసింది.

# పార్టీకి కార్యకర్తలే పునాదిరాళ్లు?

**చంద్రుగొండ, ఆగస్టు 26 :** బీఆర్ఎస్ పార్టీకి గ్రామాల్లో కార్యకర్తలే పునాదిరాళ్లు వంటి వారిని అశ్వరావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు అన్నారు. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం మద్దుకూరు, రావికంపాడు గ్రామాల్లో గ్రామ కమిటీల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన పార్టీ దిమ్మలను ప్రారంభించి పార్టీ జెండాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి మెచ్చ నాగేశ్వరరావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అలివిగానీ హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందని దుయ్యబట్టారు. రైతులకు కనీసం ఎరువులు ఇవ్వలేని ప్రభుత్వం భేషరతుగా రైతాంగానికి క్షమాపణ చెప్పాలన్నారు. అనంతరం అయ్యన్నపాలెం గ్రామంలో అకస్మాత్తుగా మృతి చెందిన ఆటో డ్రైవర్ నాగులు మీరా కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, శ్రేణులు, గ్రామ, మండల కమిటీ బాధ్యులు పాల్గొన్నారు.




# సెక్షన్ 22ఏ జాబితా రద్దు చేయకుంటే.. ఢిల్లీ తరహా జెన్‌జీ ఉద్యమం తప్పదు..

**హైదరాబాద్ :**కాంగ్రెస్ ప్రభుత్వమే ఒక పెద్ద కబ్జాదారు అని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు విమ ర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి తమ్ముడికి అడ్డికి పావుశేరు లెక్కన భూములు కట్టాబెట్టారని విమర్శించారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో కేపీహెచ్‌బీలో ఒక్క గజమైనా అమ్మినామా అని ప్రశ్నించారు. కానీ అదే కాంగ్రెస్ సర్కార్ రెండున్నరేళ్లలో లక్ష ఎకరాల అసైన్డ్ భూములను అమ్మిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.కూకట్‌పల్లిలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో సెక్షన్ 22ఏ బాధితుల సమావేశం జరిగింది. కేపీహెచ్‌బీ ఎస్ఆర్ఎస్‌పీ కమ్యూనిటీ హాలులో జరిగిన ఈ సమావేశంలో బాధితులతో హరీశ్‌రావు ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ. ప్రభుత్వ భూములు అమ్ముతున్నారు.. అసైన్డ్ భూములను లాక్కుం టున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. పారిశ్రా మికవేత్తలకు కమీషన్లకు భూములు అమ్ము కుంటున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి తమ్ము డికి అడ్డికి పావుశేరు లెక్కన భూములు కట్టబెట్టారని విమర్శించారు. ప్రజల భూములేమో నిషేధిత జాబితాలోకి.. ప్రభుత్వ భూములేమో రేవంత్ సోదరుల చేతుల్లోకి వెళ్తోందని ధ్వజమెత్తారు. లక్ష ఎకరాల అసైన్డ్ భూములు అమ్మింది ఈ ప్రభుత్వమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వమే ఒక పెద్ద కబ్జాదారు అని విమర్శించారు.పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రతిపక్షంపై కాదు.. ప్రజలపై సెక్షన్ 22ఏ బాంబు వేశాడని హరీశ్‌రావు అన్నారు. రియల్ ఎస్టేట్ తెలుసు కనుకనే ప్రజల ఆస్తులను నిషేధిత జాబితాలో పెట్టారని తెలిపారు. మీకు కబ్జాలు తెలుసు.. మాకు పోరాటాలు తెలుసని పేర్కొన్నారు. హెచ్‌సీయూ భూములను బాంబే స్టాక్ ఎక్స్చేంజ్‌లో కుదవపెట్టిండు అని తెలిపారు. బ్రోకర్లకు రూ.700 కోట్లు లంచం ఇచ్చి రూ.15వేల కోట్ల అప్పు తెచ్చిందని పేర్కొన్నారు. అగ్రికల్చర్ యూనివర్సిటీలో 200, ఉర్దూ యూనివర్సిటీలో 50 ఎకరాలు లాక్కున్నాడని అన్నారు. పాలిటెక్నిక్ కాలేజీ భూములను కూడా అమ్మాలని చూస్తున్నారని మండిపడ్డారు. హిల్ట్ పాలసీ పేరుతో పారిశ్రామిక భూములను అమ్మే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. వైఎస్ హయాంలో యూఎల్‌సీ యాక్ట్‌ను రద్దు చేశారని గుర్తుచేశారు. 2008కు ముందు యూఎల్‌సీలో ఉన్నాయని.. ఇప్పుడు భూములన్నీ సెక్షన్ 22ఏ జాబితాలో చేర్చారని తెలిపారు.ఒకప్పుడు కూకట్‌పల్లిలో తీవ్రమైన తాగునీటి సమస్య ఉండేదని హరీశ్‌రావు గుర్తుచేశారు.



# ప్రతి నేతన్నకూ 'నేతన్నల సేవలో పథకం'.. ఆందోళన వద్దు



**శ్రీసత్యసాయి జిల్లా, ఆగస్టు 26:** మగ్గం నేసే ప్రతి నేతన్నకూ నేతన్నల సేవలో పథకం అందజేస్తామని మంత్రి సవిత స్పష్టం చేశారు. (బుధవారం) మీడియాతో మాట్లాడుతూ.. మొదటి విడతలో 71,536 మంది నేతన్నలకు రూ.25 వేల ఆర్థిక సాయం అందించామని తెలిపారు. రెండో విడతగా త్వరలోనే అర్హులకు ఆర్థికసాయం అందిస్తామన్నారు. కొత్తగా 36,617 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ నెలాఖరు వరకూ ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులను గుర్తిస్తామని..ఆ వెంటనే లబ్ధిదారుల ఖాతాల్లో నేతన్నల సేవలో నిధులను జమ చేయనున్నట్లు తెలిపారు. అర్హులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. చేనేతల వెంటే కూటమి ప్రభుత్వం ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. ఎన్నికల్లో హామీ ఇవ్వకున్నా నేతన్నల సేవలో పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. 365 రోజులూ నేతన్నలకు ఆర్థిక భరోసా కల్పించాలన్నదే సీఎం చంద్రబాబు ధ్యేయమని చెప్పారు. నేతన్నల సేవలో పథకంపై గొడ్డలి పార్టీ అపోహలు సృష్టిస్తోందని మండిపడ్డారు. వైసీపీ ట్రాప్‌లో నేతన్నలు పడొద్దని మంత్రి సవిత కోరారు.

# సనాతన ధర్మాన్ని నాశనం చేయాలని చూస్తే ఊరుకోం



**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో. అన్నపూర్ణగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను అన్యమత ప్రదేశ్‌గా మార్చారంటూ జగన్‌పై దుయ్యబట్టారు. హిందూ దేవాలయాలు, దేవతలపై దాడులు చేసి విగ్రహాల చేతులు నరికివేశారని మండిపడ్డారు. సనాతన ధర్మాన్ని ఎవరైనా నాశనం చేయాలని చూస్తే రాబోయే రోజుల్లో పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. సనాతన ధర్మాన్ని కాపాడేందుకు బీజేపీ కంకణబద్ధమై ఉందన్నా రు.విజయసాయిరెడ్డి ఆరోజు వైసీపీ ప్రభుత్వంలో ఉన్నప్పుడే సనాతన ధర్మంపై మాట్లాడి ఉంటే బాగుండేదని భానుప్రకాశ్ అభిప్రాయపడ్డారు. అన్యాయం జరిగినప్పుడే మాట్లాడాలని.. అప్పుడే ఆ నిజాయితీకి గుర్తింపు ఉంటుందన్నారు. బయటికి వచ్చిన తర్వాత మాట్లాడితే దానికి విలువ తగ్గుతుందని చెప్పుకొచ్చారు. కాకినాడలో సౌజన్య 'లవ్ జిహాద్' ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిందని తెలిపారు. హిందూ సమాజానికి తామున్నామని భరోసా ఇస్తున్నామని అన్నారు. దేశంలో కొన్ని వేల మంది యువతులు, మహిళలు 'లవ్ జిహాద్'కు బలైపోతున్నారని వ్యాఖ్యానించారు. సాదిక్ లాంటి దర్మార్గుల వెనుక కర్త, కర్మ, క్రియ ఎవరో గుర్తించి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సాదిక్ కుట్రపై లోతుగా విచారణ జరిపి, శిక్షించాలని ఏపీలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్న చంద్రబాబు నాయుడికి విజ్ఞప్తి చేశారు. సమాజంలో ఉన్న సాదిక్ లాంటి వెధవవలు, దుర్మార్గులు, నీచులను గుర్తించాలని భాను ప్రకాశ్ కోరారు. బాధితులు ఏక్షణంలోనైనా సహాయం కోసం సంప్రదించేలా ప్రభుత్వమే 'టోల్ ఫ్రీ' నెంబర్ ఏర్పాటుమంది యువతులు, మహిళలు 'లవ్ జిహాద్'కు చేసేలా ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. బాధితులు ధైర్యంగా ముందుకు వచ్చి సమాచారం ఇవ్వాలని తెలిపారు. బాధితులకు న్యాయం జరిగేవరకు వారి సమాచారాన్ని గోప్యంగా ఉంచేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలీసుల రక్షణ కూడా బాధితులకు ఏర్పాటు చేస్తామన్నారు. దీనిపై ఏపీ డీజీపీ ప్రత్యేకంగా దృష్టి సారించాలని భాను ప్రకాశ్ రెడ్డి కోరారు.

# ఒంగోలు మైనింగ్ లంచం కేసు.. మాజీ మంత్రి శిద్ధా కుటుంబ సభ్యులపై కేసు



**ప్రకాశం జిల్లా, ఆగస్టు26 :**
ప్రకాశం జిల్లా ఒంగోలులో మైనింగ్ శాఖ డీడీఎంఎస్ శివశంకర్ లంచం కేసులో సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ వివరాలు వెలుగులోకి వచ్చాయి. ఈ నెల 17వ తేదీన ఒంగోలులోని కేబీ రెసిడెన్సీలో మైనింగ్ సేఫ్టీ విభాగం డీడీఎంఎస్ శివశంకర్‌కు.. మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు కుటుంబ సభ్యులు రూ.2 లక్షల లంచం ఇచ్చినట్లు సీబీఐ ఎఫ్ఐఆర్‌లో పేర్కొంది. ఈ వ్యవహారంపై నిఘా పెట్టిన సీబీఐ అధికారులు డీడీఎంఎస్ శివశంకర్‌ను పట్టుకున్నారు. ఈ కేసులో మైన్స్ డిప్యూటీ డైరెక్టర్ శివశంకర్‌ను ఏ1గా సీబీఐ చేర్చింది. మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు కుమారుడు సుధీర్ కుమార్‌ను ఏ2గా, శిద్ధా రాఘవరావు అన్న కుమారుడు శిద్ధా వెంకట సురేశ్ కుమార్‌ను ఏ3గా పేర్కొంది. ప్రైవేటు సర్వేయర్ ఏ. శుభాష్కర్ రెడ్డిని ఏ4గా, వాసవి గ్రానైట్స్ మేనేజర్ వై. సురేంద్రను ఏ5గా చేర్చింది. అలాగే మరికొందరు గుర్తుతెలియని ప్రభుత్వ, ప్రైవేట్ వ్యక్తులను ఏ6గా ఎఫ్ఐఆర్‌లో పేర్కొంది. సీబీఐ ఎఫ్ఐఆర్ ప్రకారం.. జూన్ 25వతేదీన మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు కుటుంబానికి చెందిన వాసవి గ్రానైట్ క్వారీలో రాయి పడి ఓ కార్మికుడు మృతిచెందాడు. ఈ ప్రమాద ఘటనపై క్వారీ యాజమాన్యానికి అనుకూలంగా నివేదిక ఇప్పించేందుకు మైన్స్ డిప్యూటీ డైరెక్టర్‌కు లంచం ఇచ్చినట్లు సీబీఐ ఆరోపించింది. ఈ వ్యవహారంలో రూ.2 లక్షల లంచం చెల్లించినట్లు సీబీఐ ఎఫ్ఐఆర్‌లో వెల్లడించింది. ఈ కేసులో అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్లు 7, 7ఏ, 8తో పాటు బీఎన్ఎస్ సెక్షన్ 61(2) కింద సీబీఐ కేసు నమోదు చేసింది. డీడీఎంఎస్ శివశంకర్‌తో పాటు శిద్ధా వెంకట సురేశ్, మరో ఇద్దరు ప్రస్తుతం రిమాండ్‌లో ఉన్నారు. మరోవైపు శిద్ధా రాఘవరావు కుమారుడు శిద్ధా వెంకట సుధీర్ పరారీలో ఉన్నాడు. మనింగ్ క్వారీలో జరిగిన కార్మికుడి మృతి ఘటనకు సంబంధించిన నివేదికను ప్రభావితం చేసేందుకు లంచం ఇచ్చారనే ఆరోపణలు ప్రస్తుతం కేసులో కీలకంగా మారాయి. ఈ వ్యవహారంలో ఇంకా ఎవరెవరి పాత్ర ఉంది, లంచం వ్యవహారంలో మరింత మంది ప్రమేయం ఉందా అనే కోణాల్లో సీబీఐ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసుకు సంబంధించిన మరిన్ని వివరాలు దర్యాప్తులో వెల్లడయ్యే అవకాశం ఉంది.

# జగన్ హయాంలోని ఐదేళ్లు బీసీలను ఊచకోత కోశారు: ఎంపీ విజయ్



**అమరావతి, ఆగస్టు26 :**
వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ) తెలుగుదేశం పార్టీ ఎంపీ చింతకాయల విజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలను జగన్ మోసం చేశారని ధ్వజమెత్తారు. ఈ మేరకు విజయ్ ఓ ప్రకటన విడుదల చేశారు. గతంలో బీసీల గురించి ఏ పార్టీ ఆలోచించలేదని తెలిపారు. బీసీల గురించి ఆలోచించిన ఏకైక పార్టీ టీడీపీ అని వ్యాఖ్యానించారు. వెనుకబడిన కులాలను వాడుకోవడం జగన్‌కు అలవాటని ఎంపీ విజయ్ విమర్శించారు. జగన్ హయాంలో బీసీల రిజర్వేషన్లను తగ్గించారని దుయ్యబట్టారు. వైసీపీ హయాంలోని ఐదేళ్లు బీసీలను జగన్ ఊచకోత కోశారని ఆగ్రహించారు. అమర్నాథ్‌గౌడ్‌ను కాల్చేసిన రోజు జగన్ ఎందుకు స్పందించలేదు? అని ప్రశ్నించారు. ప్రొద్దుటూరులో సుబ్బయ్యను చంపేస్తే.. ఎందుకు మాట్లాడలేదు? అని నిలదీశారు. ఉత్తరాంధ్రను జగన్ మోసం చేశారని ఎంపీ చింతకాయల విజయ్ ధ్వజమెత్తారు.

# వైఎస్ వివేకా భూమి కబ్జా వ్యవహారం.. పులివెందుల సీఐపై బదిలీ వేటు



**కడప జిల్లా :** పులివెందుల అర్బన్ సీఐ శ్రీరామ్‌పై బదిలీ వేటు పడింది. ఆయనను కడప వీఆర్ కు పంపుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దివంగత వైఎస్ వివేకానందరెడ్డి కుటుంబ సభ్యులకు చెందిన భూమి కబ్జా వ్యవహారంలో నిర్లక్ష్యం వహించినందుకే డీఐజీ కోయ ప్రవీణ్ ఈ చర్యలు తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే... పులివెందులలో తమ కుటుంబానికి చెందిన భూమి ఆక్రమణకు గురైందని వివేకా కుమార్తె సునీత జిల్లా కలెక్టర్, ఆర్డీఓలకు ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు ఆధారంగా పులివెందుల ఆర్డీఓ చిన్నయ్య పూర్తిస్థాయి విచారణ చేపట్టారు. ఈ విచారణలో ఒక కబ్జా ముఠా సదరు భూమిని ఆక్రమించడమే కాకుండా, నకిలీ పట్టాదారు పాసుపుస్తకాలను సృష్టించినట్లు స్పష్టంగా నిర్ధారణ అయింది. దీంతో, అక్రమాలకు పాల్పడిన నిందితులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆర్డీఓ చిన్నయ్య స్వయంగా పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినప్పటికీ, సంబంధిత నిందితులను అరెస్ట్ చేయడంలో సీఐ శ్రీరామ్ తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించారనే ఆరోపణలు వచ్చాయి. బాధ్యతా రాహిత్యంగా వ్యవహరించినందుకు గానూ డీఐజీ కోయ ప్రవీణ్ సీఐ శ్రీరామ్‌ను తక్ష ణమే వీఆర్‌కు బదిలీ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.

# ఆ ఆలయ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తా



**విజయవాడ, ఆగస్టు26 :** శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం( పాత శివాలయం) నూతన ధర్మకర్తల ప్రమాణ స్వీకార కార్యక్రమం ( బుధవారం) జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), తెలుగుదేశం పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బుద్ధా వెంకన్న, నాగుల్ మీరా, జనసేన పార్టీ నాయకులు అమ్మిశెట్టి వాసు, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ పాల్గొన్నారు.పాత శివాలయానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది..ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడారు. విజయవాడలోని పాత శివాలయానికి ఎంతో ప్రాముఖ్యం ఉందని తెలిపారు. ఈ ఆలయ అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని వ్యాఖ్యానించారు. ఈ ఆలయం వచ్చిన తర్వాతనే విజయవాడ అభివృద్ధి చెందడం ప్రారంభమైందని ప్రస్తావించారు. ఈ ప్రసిద్ధిగాంచిన ఆలయానికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు ధర్మకర్తల మండలి ఏర్పాటు చేయాలని సూచించారు. నూతన ధర్మకర్తల మండలి చైర్మన్, సభ్యులకు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఆటోనగర్ ఐలా ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రావడం చాలా ఆనందంగా ఉంది: ఎంపీ కేశినేని శివనాథ్అనంతరం విజయవాడ ఆటోనగర్ ఐలా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ సభలో ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, బుద్దా వెంకన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడారు. ఆటోనగర్ ఐలా ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రావడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. సుమారు లక్ష మంది కార్మికులు నివసించే ఈ ప్రాంతంలో ఐలా చాలా ప్రముఖ పాత్ర పోషిస్తూ ఉంటుందని చెప్పారు. గత ఐలా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆటోనగర్‌లో ఎన్నో కార్యక్రమాలు జరిగాయని వెల్లడించారు. గత రెండు సంవత్సరాల నుంచి ఐలా ఎలక్షన్స్ పెట్టాలని చెప్పి, అధికారంలోకి వచ్చాక ప్రతి నిత్యం పోరాడటం జరిగిందని చెప్పారు. కలెక్షన్స్ 60 శాతం దాటితేనే ఐలా ఎలక్షన్లు ఉంటాయని అధికారులు చెప్పడంతో, ఇప్పుడు అందరూ కూడా కలిసికట్టుగా ఉండి, కలెక్షన్స్ 60శాతం దాటించి ఎలక్షన్ కండక్ట్ చేసుకున్నారని తెలిపారు.ఆ సమస్యలను ఐలానే పరిష్కరించాలి..శాంతియుతంగా, ప్రశాంతంగా జరిగిన ఈ ఎలక్షన్లలో విజయం సాధించిన ప్రతి ఒక్కరికీ అభినందనలు ఎంపీ శివనాథ్ చెప్పారు. ప్రెసిడెంట్: శివనాగేశ్వరరావు, వైస్ చైర్మన్: దుర్గాప్రసాద్, జనరల్ సెక్రటరీ: కలామ్, కార్యవర్గ సభ్యులు ఈ ఎలక్షన్లలో గెలిచిన వారందరికి కొన్ని సూచనలు చేస్తున్నానని అన్నారు. విజయవాడకే జీవనాడి ఆటోనగర్ అని తెలిపారు. ఈ జీవనాడి అయిన ఆటోనగర్‌లో రోడ్లు గానీ, డ్రైనేజీలు గానీ, మంచినీటి సమస్య గానీ ఏది ఉన్నా సరే.. ఐలానే పరిష్కరిం చాలని అన్నారు. ప్రజాప్రతినిధులందరం కూడా ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకొస్తే తప్పకుండా పరిష్కరిస్తామని చెప్పారు. పోరాడి 3 రోడ్ల టెండర్లు పూర్తి చేశామని, ఇప్పటికే పనులు జరుగుతున్నాయని ఎంపీ శివనాథ్ వెల్లడించారు. 4వ రోడ్డు గద్దె రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో ప్రారంభించారని చెప్పారు. శక్తి కళ్యాణ మంటపం రోడ్డు కూడా రెడీ అయ్యిందని తెలిపారు. 24 గంటలు వాహనాలు ఆటోనగర్‌కి వచ్చి, విజయవాడకి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఉండే విధంగా తామందరం కృషి చేస్తామని చెప్పారు. రాబోయే కాలంలో ఐలా మరింత విస్తృతంగా అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. లక్ష మంది కార్మికులకు దిశా నిర్దేశం చేసే విధంగా ఉండాలని ఎంపీ శివనాథ్ కోరారు.

# ఉద్యోగానికి రాజీనామా చేసి.. బెజవాడ బయలుదేరిన భావన.. అంతలో..



**కోదాడ, ఆగస్టు 26:** సూర్యాపేట జిల్లా కోదాడ మండలం ద్వారకుంట శివారులో ఆగి ఉన్న లారీని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆరుగురు ప్రయాణికులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతుల్లో 23 సంవత్సరాల భావనా వర్ష కూడా ఉన్నారు. సాఫ్ట్‌వేర్ కంపెనీలో హెచ్ఆర్ విభాగంలో పని చేసిన ఆమె తన ఉద్యోగానికి రాజీనామా చేసి సొంతూరు విజయవాడకు పయనమైంది. ఇందుకోసం మంగళవారం రాత్రి 11.00 గంటలకు విజయవాడ వెళ్లేందుకు హైదరాబాద్‌లో ట్రావెల్స్ బస్సు ఎక్కింది.
ఉదయం 5.00 గంటలకు విజయవాడలో దిగిపోతామని భావన అనుకుంది. కానీ అంతలోనే ఆ బస్సు ప్రమాదానికి గురి కావడంతో మరణించింది. భావనా వర్ష మృతి సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరు అవుతున్నారు. వారంతా కోదాడకు హుటాహుటిన బయలుదేరారు. ప్రభుత్వాసుపత్రి వద్ద మృతుల కుటుంబాల రోదనలు మిన్నంటాయి.సూర్యాపేట జిల్లా కోదాడ మండలం ద్వారకుంట శివారులో బుధవారం తెల్లవారుజామున 4.00 గంటలకు రహదారి పక్కన ఆగి ఉన్న లారీని హైదరాబాద్ నుంచి ఏలూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. వారంతా కోదాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. మృతదేహాలను కోదాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వాటికి పోస్ట్‌మార్టం నిర్వహిస్తున్నారు. బస్సు ప్రమాదంపై స్పందించిన ప్రధాని..ఈ బస్సు ప్రమాదంపై ప్రధాని మోదీ తన ఎక్స్ వేదికగా స్పందించారు. 'తెలంగాణలోని సూర్యాపేట జిల్లాలో దురదృష్టవశాత్తు జరిగిన ప్రమాదం గురించి తెలుసుకుని తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాను. తమ ఆత్మీయులను కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# ఇతరులకు నీతులు చెప్పే ముందు చరిత్ర చూసుకోవాలి జగన్

**అమరావతి, ఆగస్టు 26:**




వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ వెన్నుపోటు రాజకీయాలకు ప్రతిరూపమని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ స్పష్టం చేశారు. అలాంటి జగన్.. వెన్ను పోటుపై వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బుధవారం రాజధాని అమరావతిలో ఆయన మాట్లాడుతూ.. ఇతరులకు నీతులు చెప్పే ముందు రాజకీయ చరిత్ర చూసుకోవాలంటూ జగన్‌కు చురకలంటించారు. జూనియర్ డాక్టర్ల స్టైపెండ్ వ్యవహారంలో వైఎస్ జగన్ వైఖరిపై మండిపడ్డారు.బీసీ రిజర్వేషన్లపై ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారంటూ వైసీపీ అధినేతపై మంత్రి సత్యకుమార్ నిప్పులు చెరిగారు. రిజర్వేషన్లు ప్రకటించడం కాదు.. చట్టబద్ధంగా నిలబెట్టడమే ముఖ్యమని అభిప్రాయపడ్డారు. జగన్ హయాంలో బీసీ రిజర్వేషన్లు న్యాయపరమైన చిక్కుల్లో పడ్డాయని అన్నారు. కూటమి ప్రభుత్వం బీసీలకు చట్టబద్ధమైన సామాజిక న్యాయం చేస్తోందని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.బీసీలను ఓటు బ్యాంకుగా చూసింది జగన్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. బీసీలను పాలనలో భాగస్వాములుగా చేస్తుంది కూటమి ప్రభుత్వమని వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల ఓటమిపై జగన్‌లో ఇప్పుడే ఆందోళన మొదలైందంటూ ఎద్దేవా చేశారు. ఓటమికి కారణాలు వెతికే పనిలో జగన్ ఉన్నారని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు.



# బ్యాడ్ లక్ బ్యూటీ.. 8 సినిమాలు చేస్తే ఒకే ఒక్క సినిమా హిట్టు

చిత్రపరిశ్రమలో ఎంతో మంది అందాల భామలు క్రేజ్ తెచ్చుకోలేక సినిమాలకు దూరంగా ఉంటున్న భామలు కూడా ఉన్నారు. కొందరు క్రేజ్ తెచ్చుకున్నా అవకాశాలు అందుకోలేకపోతున్నారు. అందం, అభినయం ఉన్నప్పటికీ కొంతమంది భామలు నాలుగు ఐదు సినిమాలు చేసి ఆతర్వాత కనిపించకుండా పోతున్నారు. వారిలో ఈ ముద్దుగుమ్మ ముందు వరసలో ఉంటుంది. ఇప్పటికే చాలా మంది హీరోయిన్స్ సినిమాలు మానేసి పెళ్లి చేసుకొని సెటిల్ అవుతున్నారు. అయితే అభిమానులు ఈ ముద్దుగుమ్మల కోసం సోషల్ మీడియాలో గాలిస్తున్నారు. ఇప్పుడు ఎలా ఉన్నారు.? ఎక్కడ ఉన్నారు.? ఏం చేస్తున్నారు.? అంటూ ఆరాలు తీస్తున్నారు. ఇప్పుడు ఓ చిన్నదాని కోసం నెటిజన్స్ గూగుల్ లో తెగ గాలిస్తున్నారు. ఇంతకూ ఆ భామ ఎవరో తెలుసా.?ఇప్పటికే చాలా మంది హీరోయిన్స్ సినిమాలు మానేసి పెళ్లి చేసుకొని సెటిల్ అవుతున్నారు. అయితే అభిమానులు ఈ ముద్దుగుమ్మల కోసం సోషల్ మీడియాలో గాలిస్తున్నారు. ఇప్పుడు ఎలా ఉన్నారు.? ఎక్కడ ఉన్నారు.? ఏం చేస్తున్నారు.? అంటూ ఆరాలు తీస్తున్నారు. ఇప్పుడు ఓ చిన్నదాని కోసం నెటిజన్స్ గూగుల్ లో తెగ గాలిస్తున్నారు. ఇంతకూ ఆ భామ ఎవరో తెలుసా.?తెలుగులో ఈ బ్యూటీ చేసింది ఎనిమిది సినిమాలు కానీ హిట్ అయ్యింది మాత్రం ఒకే ఒక్క సినిమా. అందంలో ఈ వయ్యారి అప్సరస.. కెరీర్ పీక్ లో ఉండగానే సినిమాలకు దూరం అయ్యింది. మరెవరో కాదు పాలరాతి శిల్పంలా ఉండే ప్రణీత సుభాష్. అందం, అభినయం ఉన్నా కూడా సక్సెస్ సాధించలేకపోయింది ఈ బ్యూటీ.తెలుగులో ఈ బ్యూటీ చేసింది ఎనిమిది సినిమాలు కానీ హిట్ అయ్యింది మాత్రం ఒకే ఒక్క సినిమా. అందంలో ఈ వయ్యారి అప్సరస.. కెరీర్ పీక్ లో ఉండగానే సినిమాలకు దూరం అయ్యింది. మరెవరో కాదు పాలరాతి శిల్పంలా ఉండే ప్రణీత సుభాష్. అందం, అభినయం ఉన్నా కూడా సక్సెస్ సాధించలేకపోయింది ఈ బ్యూటీ.హీరోయిన్ గా చేసింది, సెకండ్ హీరోయిన్ గాను చేసింది అయినా కూడా ఆమెకు అనుకున్నంతగా గుర్తింపు రాలేదు.తన క్యూట్ లుక్స్‌తో ప్రేక్షకులను ఆకట్టుకున్న ప్రణీత సుభాష్ కు మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ఈ అమ్మడి అందానికి కుర్రకారు ఫిదా అయ్యారు. ఏం పిల్లో ఏం పిల్లడో

# ఆ హీరో లేకపోతే తెలుగులో మీనా లేదు




హీరోయిన్ మీనా దశాబ్దాలుగా దక్షిణాది చిత్ర పరిశ్రమలో తనదైన ముద్ర వేశారు. బాలనటిగా తెరంగేట్రం చేసి ఆ తర్వాత కథానాయికగా, సహయ నటిగా ప్రేక్షకులను అలరించారు. ఆమె కెరీర్లో అనేక మంది తెలుగు అగ్ర హీరోలతో కలిసి నటించారు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో, మీనా తన సహనటులైన చిరంజీవి, వెంకటేష్, నాగార్జున, బాలకృష్ణ, రాజశేఖర్, మోహన్ బాబు వంటి వారితో తన అనుభవాలను వివరంగా పంచుకున్నారు. తనకు ఎక్కువగా సౌకర్యవంతంగా అనిపించిన, ఎక్కువ హిట్స్ ఇచ్చిన హీరో వెంకటేష్ గారని మీనా తెలిపారు. “చంటి”, “సుందరకాండ” వంటి చిత్రాలలో వెంకటేష్ తో తనకు మంచి అనుబంధం ఏర్పడిందని ఆమె వెల్లడించారు. కెరీర్ ప్రారంభంలో తాను చాలా నిశ్శబ్దంగా, ఇతరులతో పెద్దగా మాట్లాడని వ్యక్తిని అని, అయితే వెంకటేష్, చిరంజీవి, నాగార్జున వంటి హీరోలు కూడా ప్రశాంతంగా, వృత్తిపరంగా ఉండేవారని మీనా గుర్తు చేసుకున్నారు. మొదట్లో ఒకటి రెండు సినిమాలకు వారు నిశ్శబ్దంగానే ఉన్నారని, ఆ తర్వాతే స్నేహం బలపడి వారి కుటుంబాలతో కూడా సన్నిహితంగా మెలిగానని ఆమె వివరించారు.బాలకృష్ణతో తన అనుభవం కాస్త భిన్నంగా ఉండేదని మీనా పేర్కొన్నారు. తాను మాట్లాడకపోయినా, బాలయ్య గారు మాత్రం తనతో నిరంతరం మాట్లాడించేవారని, చాలా ప్రశ్నలు అడిగి సెట్స్‌లో సరదాగా వాతావరణాన్ని సృష్టించేవారని మీనా నవ్వుతూ చెప్పారు. మోహన్ బాబుతో పనిచేయడం తనకు ఒక ప్రత్యేక అనుభూతిని ఇచ్చిందని మీనా తెలిపారు. “అల్లరి మొగుడు” చిత్రం చేసేటప్పుడు తాను చాలా చిన్నపిల్లనని, అమాయకురాలినని ఆమె అన్నారు. మోహన్ బాబు సరదాగా తన కాలు లాగినా, ఆయన చెప్పే జోకులను అర్థం చేసుకోలేకపోయేదానినని, ఆయన నిజంగానే బెదిరిస్తున్నారని భయపడేదానినని మీనా గుర్తు చేసుకున్నారు. అప్పట్లో తనకు తెలుగు అంతగా రాకపోవడం, చాలా పచ్చిగా ఉండటం వల్ల ఆయన మాటల్లోని హాస్యాన్ని గ్రహించలేకపోయానని తెలిపారు. తనకు ఉన్న ఏకైక ఆయుధం తన వృత్తి నైపుణ్యం అని మీనా గర్వంగా తెలిపారు. తనను అన్‌ప్రొఫెషనల్ అని ఎవ్వరూ ఎప్పుడూ చెప్పలేదని, అది తన బలమైన అంశమని ఆమె అన్నారు. మోహన్ బాబు గారు సైతం తన సమయపాలనను గౌరవించేవారని, “ఏయ్, అమ్మాయి, ఆ అమ్మాయితో కరెక్ట్ టైం చెప్పండిరా” అని అనేవారని ఆమె ఒక సంఘటనను




# 100 శాతం పక్కా! రామ్ ప్రసాద్‌తో పాటు బిగ్ బాస్ 10లోకి ఈ జబర్దస్త్ స్టార్ కమెడియన్ కూడా..


తెలుగు బుల్లితెరపై బిగ్‌బాస్ రియాలిటీ షోకు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇప్పటికే తొమ్మిది సీజన్లను విజయవంతంగా పూర్తి చేసుకున్న ఈ రియాలిటీ షో ఇప్పుడు పదో సీజన్‌కు ముస్తాబవుతోంది. ల్యాండ్ మార్క్ సీజన్ కావడంతో ఈసారి కొత్తగా షోను ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. దశావతారం కాన్సెప్ట్‌తో కొత్త కొత్త టాస్కులు, రూల్స్ తో బిగ్ బాస్ సీజన్ 10ను రూపొందిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే సామాన్యుల కోసం నిర్వహిస్తోన్న బిగ్ బాస్ అగ్ని పరీక్ష సీజన్ 2 దాదాపు ఎండింగ్ కు చేరుకుంది. సెప్టెంబర్ మొదటి వారంలోనే బిగ్ బాస్ తెలుగు సీజన్ 10 గ్రాండ్ లాంఛింగ్ ఉండనుంది. ఈ నేపథ్యంలో పదో సీజన్ లో సెలబ్రిటీ కంటెస్టెంట్స్ ఎవరన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. సోషల్ మీడియాలో మాత్రం చాలా పేర్లే వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే బిగ్ బాస్ రియాలిటీ షో అంటే గొడవలు, టాస్కులే కాదు ఎంటర్ టైన్మెంట్ కూడా ముఖ్యమే. ఆడియెన్స్ ను బాగా ఎంటర్ టైన్ చేసే వారికి ఈ రియాలిటీ షోలో ప్రత్యేకమైన స్థానం ఉంటుంది. మరీ ముఖ్యంగా జబర్దస్త్ కమెడియన్లకు స్పెషల్ ఇంపార్టెన్స్ ఉంది.ఈసారి మాత్రం పక్కా! బిగ్‌బాస్ 10లోకి టాలీవుడ్ హాట్ యాంకర్గతంలో ఇమ్మాన్యుయేల్, ముక్కు అవినాష్, రోహిణి, ఫైమా.. ఇలా చాలా మంది జబర్దస్త్ కమెడియన్లు బిగ్ బాస్ లో సత్తా చాటారు. ఈ నేపథ్యంలో బిగ్ బాస్ సీజన్ 10లోనూ జబర్దస్త్ కమెడియన్లకు ప్రత్యేక స్థానం ఉండనుందని తెలుస్తోంది. ఇప్పటికే రామ్ ప్రసాద్ పేరు కన్ఫార్మ్ లిస్టులో ఉందని టాక్. ఇప్పుడు ఇదే జాబితాలో మరో జబర్దస్త్ టాప్ నటుడు కూడా చేరాడని తెలుస్తోంది. అతను మరెవరో కాదు పొట్టి నరేష్.ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాకు చెందిన నరేష్ జీవితంలో పలు ఆటుపోట్లు ఎదుర్కొన్నాడు. శారీరక ఎదుగుదల లోపం వల్ల సమాజం నుంచి ఛీత్కరింపులు, అవమానాలు ఎదుర్కొన్నాడు. అయితే నరేష్ మాత్రం కుంగిపోలేదు. తన ఎత్తును, రూపాన్ని నెగెటివ్‌గా తీసుకోకుండా పాజిటివ్ గా తీసుకున్నాడు. జబర్దస్త్ కామెడీ షోలోకి అడుగు పెట్టి తన ట్యాలెంట్ ప్రూవ్ చేసుకున్నాడు. జబర్దస్త్ లో టీమ్ లీడర్ గా కూడా చేసిన నరేష్ బిగ్

# ఇదేం క్రేజ్ రా బాబూ.



మరికొన్ని గంటల్లో టాక్సిక్ సినిమా అడియన్స్ ముందుకు రాబోతుంది. షూటింగ్ మొదటి రోజు నుంచి విపరీతమైన క్రేజ్ సంపాదించుకున్న ఈ సినిమా ఇప్పటివరకు అటు టీజర్, సాంగ్స్, ట్రైలర్ ద్వారా హైప్ క్రియేట్ చేసుకుంది ఈ సినిమా. ఎట్టకేలకు ఈ సినిమా ఆగస్ట్ 26న ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతుంది. ఈ సినిమా టికెట్ బుకింగ్ ప్రారంభమై మూడు రోజులకు పైగా గడిచినా, అడ్వాన్స్ టికెట్ బుకింగ్‌లో ‘టాక్సిక్’ ఇప్పటికే ‘ధురందర్’, ‘పఠాన్’ చిత్రాలను అధిగమించింది. అయితే, తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్ ప్రారంభం కాలేదు. తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాల్లో ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్ అందుబాటులో లేదు. కానీ మంగళవారం మధ్యాహ్నం తర్వాత ‘టాక్సిక్’ సినిమా టికెట్ ధరను పెంచడానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో, ‘బుక్ మై షో’లో టికెట్ బుకింగ్ ప్రారంభం కాగా, గంటలోపే అనేక షోలు అడ్వాన్స్‌గా బుక్ అయిపోయాయి. మధ్యాహ్నం తర్వాత, బుక్‌మైషోలో ‘టాక్సిక్’ తెలుగు సినిమా బుకింగ్ ప్రారంభమైంది. గంటలోపే టికెట్లు హాట్ కేకుల్లా అమ్ముడయ్యాయి. అనేక మల్టీప్లెక్స్‌లలో ఆ రోజు షోలన్నీ ఇప్పటికే హౌస్‌ఫుల్ అయ్యాయి, బుక్‌మైషోలో కాషాయ రంగు కనిపిస్తోంది. హైదరాబాద్‌లోని ప్రసాద్, ఏఏఏ సినిమాస్, అల్లు సినిమాస్, మహేష్ బాబు ఏఎంబీ సినిమాస్, ఆర్ట్ సినిమాస్ వంటి ప్రధాన మల్టీప్లెక్స్‌లన్నీ హౌస్‌ఫుల్ అయ్యాయి.తెలుగు రాష్ట్రాల్లో యష్‌కు భారీ అభిమానగణం ఉంది. ఇటీవల, ‘టాక్సిక్’ చిత్ర బృందం తెలుగు సినిమా ప్రేమికులను లక్ష్యంగా చేసుకుని హైదరాబాద్‌లోని మల్లారెడ్డి యూనివర్సిటీ గ్రౌండ్స్‌లో ఒక భారీ ప్రీ-రిలీజ్ కార్యక్రమాన్ని కూడా నిర్వహించింది. దాని ఫలితాలు ఇప్పుడు ‘బుక్ మై షో’లో స్పష్టంగా కనిపిస్తున్నాయి. తెలుగు సినిమా ప్రేమికులు ఉప్పొంగిపోతూ ‘టాక్సిక్’ సినిమా టిక్కెట్లను కొనుగోలు చేస్తున్నారు. హైదరాబాద్‌లోని పలు థియేటర్లలో ‘టాక్సిక్’ సినిమాకు షోలు ఇచ్చారు. తెలుగు సినిమా ‘ఇరుముడి’ బాగా ఆడుతున్నప్పటికీ, ‘టాక్సిక్’ సినిమాకు భారీ సంఖ్యలో షోలు ఇచ్చారు. ఇప్పుడు హైదరాబాద్‌లో ఈ సినిమా షో తెలుగులోనే కాకుండా కన్నడ, హిందీ వెర్షన్లలో కూడా ప్రదర్శించబడుతోంది. ప్రత్యేకం ఏమిటంటే, కన్నడకు ఆరు షోలు, హిందీకి 15కు పైగా షోలు ఉన్నాయి.‘టాక్సిక్’ సినిమా టికెట్ ధరలను,

# ఇట్స్ అఫీషియల్.. అప్పుడే ఓటీటీలోకి అక్కినేని సుమంత్ క్రైమ్ థ్రిల్లర్ మూవీ..



జయపజయాలతో సంబంధం లేకుండా వరుసగా సినిమాలు చేస్తున్నాడు అక్కినేని సుమంత్. అయితే ఈ హీరో సినిమా వచ్చిందంటే కచ్చితంగా అందులో ఏదో ఒక స్పెషాలిటీ ఉంటుంది. అలా అక్కినేని సుమంత్ నటించిన లేటెస్ట్ సినిమా ‘న్యూటన్స్ థర్డ్ లా’. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమా జులై 31న థియేటర్లలో రిలీజై మంచి రెస్పాన్స్ తెచ్చుకుంది. రొటీన్ క్రైమ్ కథలకు భిన్నంగా ‘కర్మ’ కాన్సెప్టును క్రైమ్ థ్రిల్లర్ కు జోడించి సినిమాను మలిచిన విధానం ఆడియెన్స్ ను మెప్పించింది. థియేటర్లలో ఓ మోస్తరుగా ఆడిన న్యూటన్స్ థర్డ్ లా సినిమా ఇప్పుడు ఓటీటీలోకి రానుంది. ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో ఈ శుక్రవారం (ఆగస్టు 28) నుంచి సుమంత్ సినిమా స్ట్రీమింగ్ కు రానుంది. ఈ విషయాన్ని తాజాగా నెట్ ఫ్లిక్స్ అధికారికంగా వెల్లడించింది. తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లోనూ ఈ సినిమా అందుబాటులోకి రానుంది.‘న్యూటన్స్ థర్డ్ లా’ సినిమా విషయానికి వస్తే.. దర్శకుడు రాజేష్ కర్ణ ఈ సినిమాను తెరకెక్కించారు. సుమంత్ తో పాటు జగపతి బాబు, శ్రీనివాస్ అవసరాల, రవి వర్మ, అవసరాల శ్రీనివాస్, షెల్లీ ఎన్ కుమార్, త్రినాథ్ వర్మ, నేహా పఠాన్, రూపేశ్ మాత్రపు, హరిణి రావు, అభినయన, పండిట్ గౌతమ్

# ఆ సినిమా ఫ్లాప్‌తో నా ఆలోచన పూర్తిగా మారిపోయింది



ఒక సినిమా ఫ్లాప్ అయినప్పుడు అది దర్శకుల ఆలోచనలను, సినిమా తీసే విధానాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో దర్శకుడు రామ్ గోపాల్ వర్మ గతంలో ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర కామెంట్స్ చేశారు. ప్రస్తుతం రామ్ గోపాల్ వర్మ ఓ ఇంట్రెస్టింగ్ సినిమా తెరకెక్కిస్తున్నాడు. ఇటీవలే ఆ సినిమాను అనౌన్స్ చేశారు ఆర్జీవీ. ఇక ఆర్జీవీ చేసే వ్యాఖ్యలు సంచలనంగా మారుతుంటాయి. కాగా గతంలో ఓ ఇంటర్వ్యూలో ఆర్జీవీ మాట్లాడుతూ.. ముఖ్యంగా, ఒక ఫెయిల్యూర్ తర్వాత తన దృక్పథం ఎలా మారిపోయిందో ఆయన ఆసక్తికరంగా వివరించారు. సినిమా విజయం కేవలం స్టార్ కాంబినేషన్లపైనే ఆధారపడదనే వాస్తవాన్ని ఆయన వివరించారు.ఈ ఇంటర్వ్యూలో ఆర్జీవీ ఒక ఆసక్తికరమైన ఉదాహరణను ప్రస్తావించారు. “బాహుబలి” సినిమా నిర్మాణ సమయంలో శివగామి పాత్ర కోసం మొదట శ్రీదేవికి ఆఫర్ వచ్చిందని దర్శకుడు రాజమౌళి వెల్లడించారు. అయితే, ఒక పెద్ద స్టార్ ను తీసుకురావడం వలన అయ్యే ఖర్చులు, ఇతర అంశాల కారణంగా శ్రీదేవిని కాకుండా రమ్యకృష్ణను ఎంచుకోవలసి వచ్చిందని రాజమౌళి పేర్కొన్నారు. చివరకు, రమ్యకృష్ణ ఆ పాత్రకు ప్రాణం పోసి, ఆ పాత్ర కోసమే ఆమె పుట్టారన్నంత అద్భుతంగా నటించారని ఆర్జీవీ గుర్తుచేశారు.సరైన పాత్రకు సరైన నటుడిని ఎంచుకోవడం చాలా ముఖ్యమని వివరించారు. ఒక సినిమా ఫ్లాప్ తర్వాత తాను నేర్చుకున్న ముఖ్యమైన పాఠాలలో ఇది


Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters , rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.